నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

సోమవారం ఆగస్టు 12, 2024 www.navatelangana.com

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలవర్గం ప్రమాణ స్వీకరణ

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకరణ చేసింది. ఆదివారం మార్కెట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రమాణ స్వీకరణోత్సవంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పాలయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ప్రమాణ స్వీరణ చేయగా వీరితో పాటు సభ్యులుగా బొల్లు రమేష్, కొల్లూరి మధూకర్, చీర అశోక్, కోరె కుమారస్వామి, హింగె రామారావు, చిల్వూరి జ్యోతి, అజ్మీర దంజ్య, డక్క శ్రీనివాస్, సలాద్దిన్ అయూబ్ ఖాన్, గట్టి సారంగపాణి, స్వామిశెట్టి ప్రభాకర్, బండారి దామోదర్ ప్రమాణం స్వీకరణ చేయగా వీరితో పాటు



వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, పీఏసీఎస్ చైర్మన్‌లు సభ్యులుగా ప్రమాణ స్వీరణోత్సవం చేశారు. కొలువు తీరిన నూతన పాలకవర్గానికి పలువురు కాంగ్రెస్ శ్రేణులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

అంగట్లో..అవుట్ సోర్సింగ్ పోస్టులు..!

180 పోస్టులకు 3 వేల మంది దరఖాస్తు
ఒక్కో పోస్టుకు రూ.1.50లక్షల నుంచి
రూ.3లక్షలు అంటూ ప్రచారం..
జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరిన జాబితా..
మెడికల్ కాలేజీలో ఉద్యోగాల
ఎంపిక ప్రక్రియపై కొరవడిన స్పష్టత
ఆందోళనలో అర్హులైన అభ్యర్థులు..



నవతెలంగాణ-నర్సంపేట

వైద్య కళాశాలలో అవుట్ సోర్సింగ్ పోస్టులు అంగట్లో సరుకులా అమ్మకాలు సాగుతున్నాయనే ప్రచారం సాగుతున్నాయి..ఇటీవల కళాశాలకు చెందిన 29విభాగాలలో 180 అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలకై నవోదయ ఏజన్సీ నోటిఫికేషన్ ఇవ్వగా 3వేల మంది అభ్యర్థులు పైగా దరఖాస్తు చేశారు. టెక్నికల్ పోస్టుకు రూ.19,500లు, నాన్ టెక్నికల్ పోస్టుకు రూ.15,500లు వేతనం ఇచ్చే అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలకు డిగ్రీ, పీజీ, ఇతర బీటెక్, డిప్లమా, ఐటీఐ వంటి వృత్తి విద్య కోర్సులు చేసిన యువతి, యువకులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేశారు. ఒక్క రికార్డు అసిస్టెంట్ పోస్టుకు 600ల మంది అభ్యర్థులు పోటీపడడం నిరుద్యోగం ఎంతటి తీవ్ర స్థాయిలో ఉందో ఇట్టే తెల్పుతుంది. అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలైనా వేలాది మంది యువత తీవ్రస్థాయిలో పోటీపడుతున్నారు. ఈ అవకాశాన్ని కొందరు సొమ్ము చేసుకొనేందుకు ఉద్యోగాలు



ఇప్పిస్తామంటూ అభ్యర్థులతో నమ్మపలుకుతున్నారు. నాన్ టెక్నికల్ పోస్టుకు రూ.1.50 నుంచి రూ.3లక్షలు, టెక్నికల్ పోస్టుకు ఇంతకు రెండింతలుగా బేరసారాలు ఆడుతున్నట్లు ప్రచారం సాగుతుంది. ఉద్యోగాల ప్రయత్నాల కోసం అభ్యర్థులు ఏజన్సీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. పైరవీల ప్రభావంతో నియమాకాలు చేసి తమ నోట్లో మట్టి కొట్టొద్దని అభ్యర్థులు ఆందోళన వ్యక్త చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ ఉద్యోగ నియమాకాలు ఏ ప్రాతిపదకన చేస్తారనేది నేటికీ సందిగ్ధతగా మిగిలింది. ఎంపిక చేసే ప్రక్రియను ఏజెన్సీకి అప్పగించడం వల్ల అవకతవకలు చోటు చేసుకుంటున్నాయనే ఇటీవల వెలువడిన పత్రిక కథనాలపై జిల్లా కలెక్టర్ స్పందించారు. ఏజెన్సీ దగ్గర నుంచి అభ్యర్థుల జాబితా జిల్లా కలెక్టర్ తెప్పించుకున్నట్లు తెల్సింది. జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని అధికారుల కమిటీ రూల్ ఆఫ్ రిజర్వేషన్, అభ్యర్థుల మెరిట్, స్థానికత, వయోపరిమితి వంటి నిబంధనల ఆధారంగా ఎంపిక చేసే అవకాశాలు ఉందని తెల్సుతుంది. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని నిబంధనల ప్రకారం ఎంపిక చేసి అర్హులకు న్యాయం చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.



ఉచిత కంటి పొర చికిత్స అభినందనీయం

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో శంకర నేత్రాలయ కంటి వైద్యశాల, నాట్య జ్యోతి కూచిపూడి డ్యాన్స్ వారి ఉచిత కంటి పొర చికిత్స శిబిరం వారి సహకారంతో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ సంస్థల ఆధ్వర్యంలో కంటి చూపు మందగించినవారు, కంటి సమస్యలు ఉన్నవారు నిపుణులైన డాక్టర్లతో వైద్యం చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మున్సిపల్ కార్మికురాలిని వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ కంటి వైద్యశాల, నాట్య జ్యోతి కూచిపూడి డ్యాన్స్ సంస్థల అధినేతలు, ఆర్గనైజర్లు, డాక్టర్లు సిబ్బంది తోపాటు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మూర్తి, నాగరాజు

నవతెలంగాణ కాశిబుగ్గ

రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్ పరిస్థితి అధ్వానంగా తయారైందనిచ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎల్ఆర్ మూర్తి, తాళ్ల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు ఆదివారం నగరంలోని ఉర్సుగుట్టలో జరిగాయి. కార్యక్రమానికి హాజరైన అర్ఎల్ మూర్తి, తాళ్ల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం గురుకులాలపై కన్నతల్లి ప్రేమ చూపెడుతూ సంక్షేమ హాస్టళ్లపై సవతితల్లి ప్రేమ చూపెడుతుందన్నారు. సామాజికంగా వెనుకబడిన తరగతులకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు వసతి పొందుతూ చదువుకుంటున్న పౌష్టికాహార లోపం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. విద్యార్థులకు అందాల్సిన ఆహార పదార్థాలలో నాణ్యత ప్రమాణాలు ఉండటం లేదన్నారు. ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచకపోవడంతో హాస్టల్ వార్డెన్ సైతం ఉన్నంత వరకు పూట గడిచేలా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అరేండ్లుగా పెండింగ్‌లో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదని పేరుతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. ఉన్నత చదువులకు వెళ్లాలని విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికెట్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు వాటిని విడుదల చేసినందుకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది కానీ మార్గదర్శకాలు ప్రభుత్వమే అమలు చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు తక్షణమే స్కాలర్షిప్ విడుదల చేయాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్, శ్రీకాంత్ వర్మ, సంతోష్, శంకర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మమత, ప్రశాంత్, ప్రశాంత్, గజ్జెల శ్రీకాంత్, గర్ల్స్ కన్వీనర్ పూజ, సోషల్ మీడియా కన్వీనర్ కిరణ్, రాష్ట్ర కమిటీ సభ్యులు చుక్క ప్రశాంత్ యార ప్రశాంత్, పాల్గొన్నారు

నేటి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. ఆదివారం తెలిపారు. ప్రతి సోమవారం ప్రజా వాణి కార్యక్రమం కొనసాగు తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. ఈ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు, 9మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు హజరు కావాలన్నారు.

కోళ్ల ఫామ్‌ను ప్రారంభించిన ఎర్రబెల్లి

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని మైలారం శివారులో ఏర్పాటు చేసిన కోళ్ల ఫామ్‌ను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపర్తి మాజీ ఎంపీటీసీ బిల్లా రాధిక సుభాష్‌రెడ్డి కోళ్ల ఫామ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. కోళ్ల ఫామ్ ఏర్పాటుతో అధిక లాభాలు గడి చడమే



కాకుండా స్థానికంగా ఉన్నవారికి ఉపాధిని కూడా ఇవ్వవచ్చు అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ఆధారిత వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు.

బాధితులకు పరామర్శ...

మండలంలోని మోరిపిరాల గ్రామానికి బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బుర్రి మంజుల భర్త బుర్రి రాజిరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా ఎర్రబెల్లి విచ్చేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తదుపరి గట్టికల్ గ్రామంలో మండల బీఆర్ఎస్ మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశీనాథం, నర్సింహుముల సోమయ్య, మైలారం గ్రామానికి చెందిన కనుకుంట్ల నర్సయ్య, లేతాకుల కమలమ్మ, తాళ్ల యాదవరెడ్డి, సన్నూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కుందూరు లక్ష్మి నర్సింహారెడ్డి కుమారుడు కుందూరు సంతోష్, గడ్డమీది శ్రీనివాస్ తల్లి ఐలమ్మ ఇటీవల వివిధ కారణాలతో మరణించగా ప్రతి కుటుంబాన్ని కలిసి మనోధైర్యాన్ని నింపి పరామర్శించారు. ఆయనతో పాటు మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, జిల్లా నాయకులు బిల్లా సుదీర్‌రెడ్డి, ఆకుల సురేందర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గారె నర్సయ్య, నాయకులు వేణు, అష్రాఫ్‌పాషా పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-ములుగు

సివిల్ సప్లై కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలనీతెలంగాణ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్‌లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పౌర సరా ఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని ఆదివారం హైదరా బాదులో కలిసి వినతి



పత్రం అందించారు. తమకు ఉద్యోగ భద్రత కావాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్ యాదవ్, మోబిన్, అలాగే ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారులు కొయ్యడి విజేందర్‌గౌడ్, శ్యామ్, ముఖ్య సలహా దారులు అశోక్, 33జిల్లాలకు సంబధించిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు వారు పాల్గొన్నారు.

బైక్‌పై వెళ్తున్న మహిళ చేతిలోని బ్యాగ్ చోరీ

నవతెలంగాణ-రాయపర్తి

బైక్ పై వెళ్తున్న మహిళ చేతిలోని బ్యాగును గుర్తుతెలియని అగాంతకుడు చోరీ చేసిన ఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పెద్ద వంగర మండలంలోని వడ్డే కొత్తపెల్లి గ్రామానికి చెందిన సాయిని వెంకన్న-భవిత దంపతుల కుమార్తె ఉపస్విని ఐనవోలు మండలం పున్నేలు క్రాస్ ఏకశిల ఈ టెక్నో స్కూల్‌లో 6వ తరగతి చదువుతుంది. కూతురి బాగోగులు చూసుకోవడానికి వెళ్లి బైక్‌పై తిరుగు ప్రయాణమై వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి మీదుగా స్వగ్రామానికి వెళుతుండగా మండల కేంద్రం శివారులోని కెసిఆర్ కాలనీ వద్దకు రాగానే గుర్తు తెలియని ఆగంతకుడు ద్విచక్ర వాహనంపై వచ్చి చేతిలో ఉన్న బ్యాగ్‌ను లాక్కొని మెరుపు వేగంతో పరారైనట్లు తెలిపారు. బ్యాగులో 10గ్రాముల బంగారు చైన్, రెండు గ్రాముల రింగ్, రూ.2వేలు, సెల్‌ఫోన్ ఉన్నట్లు తెలిపారు. అగాంత కుడి కోసం వర్ధన్నపేట సీఐ సూర్యప్రకాష్ గాలింపు చర్యలు చేపట్టారు.



ఈత మొక్కల పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో వన మహో త్సవంలో భాగంగా ఆదివారం ఎక్సైజ్ శాఖ వర్ధన్న పేట పోలీసుల ఆధ్వర్యంలో పర్వతగిరి గౌడ సంఘం సభ్యు లకు వర్ధన్న పేట ఎక్సైజ్ సీఐ స్వరూప పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పర్వత గిరి గౌడ సంఘం సభ్యులు,ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలి

మంత్రి ధనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

మండలంలో మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న చంటి పిల్లలకు చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి సీతక్క తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం తేజ చిల్డ్రన్స్ ప్రైవేటు వైద్యశాలను మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఏటూరునాగారం డివిజన్ పరిధిలో సుమారు 5మండలాలు ఉన్నాయని, అందులో చాలామంది పేదరికంలో ఉన్నారని సీతక్క వైద్యుడికి తెలిపారు. అలాంటి వారు వైద్యం కోసం వస్తే వారి దగ్గర అధిక ఫీజులు వసూలు చేయొద్దని, చిన్నారులకు మెరుగైన వైద్యం అందిస్తేనే ఆసుపత్రికి పేరు ప్రతిష్టలు వస్తాయని ఆమె అన్నారు. ప్రతి చిన్న సమస్యకు కూడా వారి వద్ద నుండి అధిక ఫీజులు వసూలు చేస్తే తదుపరి చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం శ్రీనివాస కళ్యాణం మండపంలో రామన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బండి సత్యనారాయణ కుమార్తె సారీ ఫంక్షన్‌కి హాజరై నూతన వస్త్రాలు అందించి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ. సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై.తాజుద్దీన్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న. మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయుబ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట మట రఘు. మండల అధ్యక్షులు అప్సర్. జడ్పిటిసి నామకరం చందు గాంధీ. బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాలుడి వినికిడికి యంత్రం అందజేసిన మంత్రి సీతక్క

పుట్టినప్పటి నుంచి వినికిడి లోపంతో బాధపడుతున్న బాలునికి మంత్రి వినికిడి యంత్రాన్ని అందజేశారు. మండల కేంద్రంలోని నందమూరి నగర్‌కు చెందిన దేగల భానుప్రసాద్ జన్మతహ చెవిటి వాడిగా బాధపడుతున్నాడు. అయితే గతంలో అతను చెవి వినికిడి కోసం కాంక్రీట్ ఇంప్లాంట్ సర్జరీ చేయించుకుని రూ.5లక్షల విలువగల వినికిడి ప్రాసెసర్ను చెవిలో ధరించాడు. గోదావరి వరదల సమయంలో వినికిడి పరికరాన్ని అతను పోగొట్టుకున్నాడు. బాలుడు తల్లిదండ్రులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల దష్టికి తీసుకెళ్లారు. నాయకుల కోరిక మేరకు సీతక్క తిరిగి ఆ బాలుడికి రూ.లక్షల50 వేల వినికిడి పరికరాన్ని మంత్రి సీతక్క అందజేశారు. దాంతో పార్టీ నాయకులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

హోటల్ యజమానులు నిబంధనలు పాటించాలి

సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి : ఎస్సై తాజుద్దీన్

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

హోటల్, రెస్టారెంట్ల యజమానులు కచ్చితంగా ఫుడ్‌సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా సూచించిన నిబంధనలు పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలో ఆదివారం హోటల్ యజమానులతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. మీ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వ్యాపారస్తులు తమ వ్యాపార సముదాయాల ముందు ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఒక సీసీ కెమెరా 100మంది పోలీసులకు సమానమని అన్నారు. దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని సీసీ కెమెరాల మూడో నిఘానేత్రం ప్రాముఖ్యతను వ్యాపారులకు వివరించారు. హోటలలో వంటనూనె రీసైక్లింగ్ చేస్తున్నారని, వెంటనే దాన్ని మానుకోవాలన్నారు.వంట మాస్టర్లు సరైన శుభ్రత పాటించాలన్నారు. నిషేధిత రంగులు అధిక మోతాదులో మసాలా వాడకాన్ని ఆహార తయారీ ఉత్పత్తి విక్రయదారులు చట్టానికి లోబడి వ్యాపారాలు చేయాల్సి ఉంటుందన్నారు. చాలామంది వ్యాపారులు నిబంధనలు పాటించడం లేదన్నారు.



ప్రజల ఆరోగ్యానికి ముప్పు తెచ్చేలా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆహార భద్రత అమల్లో భాగంగా ఉత్పత్తిదారులు లైసెన్సు రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలన్నారు. ఎప్పుడైనా నాణ్యత లేని ఆహారం అందిస్తే కస్టమర్లు తమకు ఫిర్యాదు చేయాలన్నారు. చాలా రోజులు నిల్వ ఉంచిన కుళ్లిపోయిన చికెన్, రొయ్యలు, చేపలు వండి విక్రయిస్తే కఠిన శిక్షలు తీసుకుంటామన్నారు. కనీస నిబంధనలు పాటించని యజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలువురు హోటల్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

సెలవు దినం చూసే... ఎస్సారెస్పీ మట్టిని దోచే !

- అధికార బలంతో మట్టి బుక్కుతున్న నాయకులు
- మట్టిని సైతం ఉద్దెరకు అమ్ముకుంటున్న ఎస్సారెస్పీ అధికారులు
- రోడ్డు నిర్మాణ పనుల పేరుతో అక్రమ మట్టి దందా
- కాపాడాల్సిన అధికారులే మట్టి మాఫియాకు అండగా నిలుస్తున్న వైనం..

నవతెలంగాణ-రాయపర్తి

ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ.. ప్రభుత్వ వ్యవస్థకు అండగా ఉండాల్సిన అధికార పార్టీ నాయకులు సెలవు దినం చూసి ఎస్సారెస్పీ మట్టిని అందిన కాడికి దోచుకున్న ఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రాయపర్తి మండల పరిధిలోని గుబ్బడితండా శివారులో ఎస్సారెస్పీ కాలువ మట్టిని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కాంట్రాక్టర్, వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్ తండ్రి ఒక హిటాచి, 5భారీ లారీలు, పలు ప్రైవేట్ ట్రాక్టర్లతో భారీగా మట్టిని తరలించినట్లు స్థానికులు తెలుపుతున్నారు. రోడ్డు నిర్మాణ పనులకు మట్టి తీస్తున్నామని చెప్పుకుంటూ రాయపర్తి మండ



లంలోని కొండూరు, తదితర గ్రామాల వారికి మొరం అమ్ముకుంటూ పెద్దమొత్తంలో జేబులు నింపుకుంటున్నారని స్థానిక ప్రజానీకం అంటున్నారు. పని దినాల్లో అధికారులు ఉంటారని ఆదివారం సెలవు దినం కనుక.. భారీ మట్టి దందాకు శ్రీకారం చుట్టి అధికార అండదండలతో విజయవంతంగా అనుకున్న పనిని పూర్తి చేశారు. ప్రభుత్వ రంగ వ్యవస్థకు అండగా ఉండాల్సిన అధికార పార్టీ నాయ కులు అధికారులను ఆమ్యామ్యాలకు లోబర్చుకొని విచ్చలవిడిగా మట్టి దందాకు పాల్పడడం అనైతికం అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

ఎస్సారెస్పీ కెనాల్ కాల్వకు ఏపుగా పెరిగిన చెట్లను సైతం హిటాచిలతో పెకిలించి నేలమట్టం చేస్తు న్నారు. చెట్ల స్థానంలో ఉన్న మట్టిని తోడేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎస్సారెస్పీ కాలువ పరిసరాల్లో పచ్చదనం పెంచుతు పర్యావరణ సమతుల్యంకై ఉపయోగపడే చెట్లును రెప్ప పాటులో




రాబందుల లాగేస్తున్నారు. ఇదే కాకుండా కాల్వకు సేఫ్టీ వాలుగా ఉండే మట్టిని సైతం సుమారు 8ఫీట్ల లోతుగా తోడేస్తున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. భారీ మొత్తంలో వర్షాలు కురిసినప్పుడు, కాల్వకు భారీగా నీళ్లు విడిచినప్పుడు కెనాల్ కాలువకు ఇరువైపులా సేఫ్టీగా ఉండే మట్టిని సైతం అధికార పార్టీ నాయకులు బుక్కుతున్నారు అని మండల ప్రజలు బాహాటంగా తెలుపుతున్నారు. ఇప్పటికైనా ఎస్సారెస్పీ అధికారులు మామూళ్ల మత్తు నుంచి మేల్కొంటారా లేక మట్టి మాఫియాకు అండగా నిలుస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ రోజు ఎస్సారెస్పీ మట్టిని తోడేస్తున్నారు కానీ వారికి ఎలాంటి పర్మిషన్ లేదు. రేపో.. ఎల్లుండో వచ్చి పర్మిషన్ తీసుకుంటారు అట ! అంటూ ఎస్సారెస్పీ అధికారులు మాట్లాడడం కోసం మెరుపు.ఈ విషయమై 'నవతెలంగాణ' అధికారులకు వివరణ కోరేందుకు ఫోన్‌లో ప్రయత్నించగా స్పందించలేదు.

ఈ నెల 18న సర్వాయి పాపన్న జయంతి

గౌడ జేఏసీ, గౌడ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు ఆహ్వానం

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలో ఈ నెల 18న నిర్వహిస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఆదివారం గౌడ జేఏసీ, గౌడ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందించారు. అనంతరం ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 18న సర్దార్ సర్వాయి పాపన్న



జయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోనీ బీసీ సంక్షేమ భవనంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలకు తప్పకుండా వస్తానని మంత్రి సీతక్క తెలిపారన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న ఉత్సవాలు విజయవంతం చేయడం కోసం ఈ నెల 14న రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో గౌడ జేఏసీ సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని, సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవ ఆహ్వాన కమిటీ ఈ నెల 14న రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో 11గంటలకు కమిటీ వేయడం జరుగుతున్నదన్నారు. ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ముంజల బిక్షపతిగౌడ్ పిలుపునిచ్చారు. మంత్రి సీతక్కను కలిసిన వారిలో గౌడ జేఏసీ నాయకులు గౌడ జేఏసీ గౌరవ అధ్యక్షులు రాజేందర్‌గౌడ్, ఉపాధ్యక్షులు కుమార్‌గౌడ్, కార్యదర్శి ఓడ రాజుగౌడ్ పాల్గొన్నారు.

దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ములుగు ఎస్సై సీహెచ్ వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ-ములుగు

ములుగు పట్టణం, మల్లంపల్లి గ్రామాల్లో రోడ్ సైడ్ దుకాణాలలో సరుకులు కొనడానికి వచ్చినట్లు వచ్చి షాపు యజమానులను మాటల్లో పెట్టి దొంగతనాలకు పాల్పడుతున్న వారు తిరుగుతున్నారని, వారి పట్ల ప్రజలు, షాపుల యజమానులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఆదివారం ఎస్ఐ



గుర్తు తెలియని వ్యక్తుల సంబంధించిన వీడియోలు పత్రికలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా వారిని గుర్తుపట్టినట్టైతే ఈ ఫోన్ నెంబర్లకు 8712670081, 8712670082లకు కాల్ చేసి తెలుపాలని ఆయన కోరారు.

రుచికరమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-నెక్కొండ

ఆకలితో వస్తున్న అహల్లాదకరమైన వాతావరణంలో రుచికరమైన భోజనాన్ని అందించాలని నెక్కొండ సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు. నెక్కొండ పట్టణంలో బండి నరేష్ ఏర్పాటు చేసిన పార్వతి పరమేశ్వర బిర్యానీ, మీల్స్ హోటల్‌ను నెక్కొండ సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ



ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రంతో కలిసి ప్రారంభించి రుచికరమైన భోజ నాన్ని రుచి చూశారు. కార్యక్ర మంలో నెక్కొండ మాజీ ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, జుట్టుకొండ వేణు, మాజీ వార్డు సభ్యులు బండారి రమేష్, నెక్కొండ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొడ్డుపెల్లి రాజు, రామారపు లక్ష్మీ నారాయణ, కొంకాల సతీష్, రామరపు విజేందర్, రామారపు వీరస్వామి, పైండ్ల సురేష్, తదిరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్‌లో ఆదివారం ఘనంగా బోనాల పండుగ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు, డీజే పాటలతో, డప్పు చప్పుళ్లతో నత్యాలు చేస్తూ బోనాలతో వచ్చి పోచమ్మ, ఎల్లమ్మ తల్లులకు మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గూడ నరేందర్ వర్మ, తొర్రి లక్ష్మణ్



యాదవ్,కాగితాల రమేష్,అరిగేలా రామకష్ణ,పెండ్లి రమేష్,విజయ్ కుమార్,భిక్షపతి, రాజు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చింత నెక్కొండలో బుడగ జంగాలు బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుడగ జంగాల ఆధ్వ ర్యంలో పోచమ్మగిద్దెమ్మ తల్లులకు మొక్కులు సమర్పించుకున్నారు. కార్యక్ర మంలో తూర్పాటి రమేష్, కష్ణ, నాగరాజు, పస్తం రవి, రమేష్ పాల్గొన్నారు.



ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఐజి తరుణ్ జోషి

నవతెలంగాణ-ఐనవోలు

ఐనవోలుశ్రీ మల్లికార్జున స్వామిని హైదరాబాద్ ఐజి తరుణ్‌జోషి ఆదివారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం అనంతరం స్వామివారి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, అర్చకులు మధు శర్మ, అర్చక సిబ్బంది పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. అనంతరం శ్రీ మల్లికార్జున స్వామి మాలధారణ ధరించి దీక్ష తీసుకున్న భక్తులు వారికి మాలలు వేసి మల్లన్న మాలలో పాటించవలసిన నియమనిబంధనలను ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్ వారికి వివరించారు.



మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోకూడదు..

ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ ప్రహర్షిత్ గురుకుల పాఠశాలలో అవగాహన సదస్సు

నవతెలంగాణ-వేలేరు

మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాన్ని నాశనం చేసుకోకూడదని ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ ప్రహర్షిత్ ఉద్బోధించారు. వేలేరు మండల కేంద్రంలోని తెలంగాణ బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రౌతుఅజయ్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి డాక్టర్ ప్రహర్షిత్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోవాల్సిన నేటి యువత డ్రగ్స్ కు బానిసై జీవితాన్ని సర్వ నాశనం చేసుకుంటున్నారని, కౌమార దశలో కొత్త ఆనందాలను వెతుక్కోవడం కోసం క్రమంగా డ్రగ్స్ కు అలవాటు పడుతున్నారన్నారు. అది కాస్తా వ్యసనంగా మారి సంఘ విద్రోహ శక్తులుగా తయారవుతున్నారరు. ఎక్సైజ్ సీఐ వి.చంద్రమోహన్ మాట్లాడుతూ ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే మాకు వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈసందర్భంగా విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై ఇ.మమత, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ కె.మహేందర్, ఎక్సైజ్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 25న జిల్లా స్థాయి చెస్ ఎంపికలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్-09, 19 బాలబాలికలకు చెస్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కార్యదర్శి పి. కన్నా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ పబ్లిక్‌గార్డెన్ సమీపంలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన నలుగురు బాలబాలికలను త్వరలో హైదరాబాద్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనేందుకు అండర్-09 క్రీడాకారులు జనవరి01, 2015 నుంచి 2024 మధ్య, అండర్ -19 క్రీడాకారులు జనవరి 01, 2005 నుంచి 2024 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. క్రీడాకారులు వెంట చెస్ బోర్డు తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 90595 22986 మొబైల్‌నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.



రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు గణపతిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రెడ్డి సంఘం నాయకులు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పాడి గణపతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ ప్రకటించింది. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన పాడి గణపతిరెడ్డిని హసనపర్తి రెడ్డి సంఘం అధ్యక్షులు వీసం సురేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి టిఆర్‌కెరెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిళి వెంక్రటాం నర్సింహారెడ్డి, మార్కెట్ మాజీ డైరె క్టర్ వీసం సురేందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు హర్షంవ్యక్తం చేసి అభినందించారు.



ఘనంగా సాంస్కృతిక పోటీలు

నవ తెలంగాణ ఎన్జీవోస్ కాలనీ

సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ కాజీపేట కమిటీ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రైల్వే ఇన్స్టిట్యూట్ సభ్యులైనటువంటి రైల్వే ఉద్యోగుల కుటుంబ సభ్యులకు, బాలబాలికలకు రైల్వే కమ్యూనిటీ హాలులో కూచిపూడి,భరతనాట్యం, జానపద నత్యాలు, వెస్టన్ నత్యాలు నాటికల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సౌత్ సెంట్రల్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ కాజీపేట సబ్ డివిజనల్ అధ్యక్షురాలు ఆర్. దీపిక ప్రశాంత్ కష్ణ సాయి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి పోటీలను ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే తరాలకు భారత సంస్కతిని అందరి ఐక్యతను కాపాడడం కోసం నత్యాలు నాటికలు మేలుకొలుపుతాయని కొనియాడారు. ఈ కార్యమంలో ముందుగా చిన్నారులకు చెస్ పోటీలు నిర్వహించారు. వీరందరికీ ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాజీపేట ఎలక్ట్రిక్ లోకోషెడ్ సీనియర్ డిఈఈ ప్రశాంత్ కష్ణ సాయి, రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ సెక్రెటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రెటరీ ఎం. రాజయ్య, కోశాధికారి జి. రాజేశ్వరరావు, కల్చరల్ విభాగాల ఆర్గనైజర్ ధరావత్ రఘు, కమిటీ సభ్యులు ఎస్. ప్రవీణ్, పి.ప్రశాంత్, పి. రవి కిరణ్, ఆర్గనైజర్లు ఎం. మహేష్, కరణ్ సింగ్, సదానందం, గోపాల్, సాంబరాజు, రైల్వే ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉషోదయ చేనేత హస్తకళ మేళాను ప్రారంభించిన కార్పొరేటర్ మానసరాంప్రసాద్

నవతెలంగాణ-సుబేదారి



స్థానిక తారా గార్డెన్స్ నందు ఉషోదయ చేనేత హస్తకళ మేళా ను 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ చేతుల మీదుగా ఆదివారం ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ చేనేతకళా ఆగస్టు 11 నుంచి సెప్టెంబర్10 వరకు నిర్వహించబడుతుందన్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని నగర ప్రజలను కోరారు. చేనేతలు మంగళగిరి శారీస్, పోచంపల్లి సారీస్, బాగల్పూరి చేతులతో చేసినటువంటి కొండపల్లి బొమ్మలు, గ్లాస్ బ్యాంగిల్స్, సారంగపూర్ ఐటమ్స్, జైపూర్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, కలకత్తా ఇలా ఎనిమిది రాష్ట్రాల నుండి కళాకారులు నేరుగా ప్రత్యక్షంగా అమ్మకాలు అందుబాటులో ఉంచామని నిర్వాహకులు శనిగరం కిషోర్ తెలిపారు. ఈకార్యక్రమంలో వరుకోలు మల్లేష్, మోహన్ మండల్, ఫర్ మాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

పోలీస్ ఎక్సైజ్ శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలి



సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-నయీంనగర్

పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి వైన్ షాప్ నిర్వాహకులు మద్యాన్ని ఎంఆర్‌పీ ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని, గ్రామాల్లో బెల్ట్ షాపుల నివారణకు చర్యలు చేపట్టాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హనుమకొండ పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ లో ఆదివారం పోలీస్,ఎక్సైజ్ అధికారులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో బెల్ట్ షాపుల నివారణ కు పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. వైన్ షాప్ నిర్వాహకులు మద్యాన్ని ఎంఆర్‌పీ ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్న వారిని వెంటనే గుర్తించి, లైసెన్స్ రద్దు చేసి,కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. నాటుసారాయికి ఉపయోగించే ముడి పదార్థాలైన బెల్లం, పటిక అమ్మేవారిని ముందే గుర్తించి సంబంధిత అధికారుల ముందే బైండోవర్లు చేయాలన్నారు. గ్రామాలలో బెల్ట్ షాపు నివారణ, నాటుసారాతయారీ, రవాణా, సేవించే ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి బెల్లం, మద్యం తెచ్చేవారిపై కఠినంగా వ్యవరించాలని ఆదేశించారు.గంజాయి,మత్తు పదార్థాలు, అక్రమంగా మద్యం సరఫరా, వ్యాపారం చేసేవారి పై రహస్యంగా సమాచారం సేకరించి, పట్టుకుని కేసులు నమోదు చేయాలన్నారు.ఈసమావేశంలో పోలీస్, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.



ప్రజలతో మమేకమైనప్పుడే అధికారులకు గుర్తింపు..

పరకాల ఎసిపి కిషోర్‌కుమార్

నవతెలంగాణ-శాయంపేట

ప్రజలతో మమేకమై పనిచేసినప్పుడే అధికారులకు తగిన గుర్తింపు లభిస్తుందని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ అన్నారు. శాయంపేట పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా విధులు నిర్వర్తించిన గొట్టిముక్కుల రమేష్ ఉద్యోగ విరమణ సన్మాన సభ ఆదివారం ఎస్సై సిహెచ్ ప్రమోద్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఎసిపి కిషోర్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగ విరమణ తప్పదన్నారు. ప్రజలతో కలిసి మెలిసి పని చేసినప్పుడే ఉద్యోగస్తులను ప్రజలు చిరస్థాయిలో గుర్తుంచుకుంటారన్నారు. హోంగార్డుగా రమేష్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం రమేష్ దంపతులను పూలమాలలు, శాలువా, మెమొంటోలతో సత్కరించారు. శాయంపేట పోలీస్ స్టేషన్ నుండి ఇటీవల బదిలీపై వెళ్లిన ఏఎస్ఐ శైలజ, హెడ్ కానిస్టేబుల్ స్వామినాయక్ లను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాయంపేట పరకాల సర్కిల్ సిఐలు పి.రంజిత్ రావు, క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హార్టికల్చర్ కార్మికులకు మూడు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా:



గ్రేటర్ వరంగల్ హనుమకొండ మున్సిపల్ కార్పొరేషన్ లో రోడ్ల మీద ఉన్న డివైడర్లలో, నర్సరీలలో సుమారు 200 మంది కార్మికులు పనిచేస్తున్నారని, వీరికి కేవలం రూ.11,500 మాత్రమే ఇవ్వడం జరుగుతుందని, అవి కూడా అతికొద్దిమందికి జీతాలు బ్యాంకు ద్వారా పొందుతున్నారన్నారని, మెజార్టీ వారికి డ్వాక్రా గ్రూపు ఆర్‌పీల ద్వారా ఇవ్వడం వల్ల, వారు ఒక్కొక్క కార్మికుల నుండి ప్రతి నెల రూ.500 రూపాయలు కట్ చేసి ఇవ్వడం జరుగుతుందని, అసలే వచ్చేది అతి తక్కువ వేతనాలు, అందులో 500 ఆర్పీలు కటింగ్ ఇది చాలా అన్యాయమని, కావున అందరికీ బ్యాంకు ద్వారానే వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ డిమాండ్ చేస్తుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య మాట్లాడుతూ ఆదివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో హనుమకొండ కాజీపేట, మండలాలకు చెందిన హార్టికల్చర్ కార్యకర్తల సమావేశం అల్లం సాంబలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈయొక్క సమావేశానికి సీఐటీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ అనుబంధం)ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికుల సమస్యలపై చర్చించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంగాని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గాని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న కార్మికులను, రకరకాల పేర్లతో విడగొట్టి, కార్మికులకు అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ, కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని టి.ఉప్పలయ్య విమర్శించారు. కార్పొరేషన్ లో పనిచేసే కార్మికులందరికీ ఒకే రకమైన వేతనాలు చెల్లించకుండా, పారిశుధ్య కార్మికులకు ఒక రకమైన జీతాలు, స్వచ్ఛ ఆటో కార్మికులకు ఒకరకంగా, మలేరియా కార్మికులకు మరొక రకంగా, హార్టికల్చర్ కార్మికులకు ఒకరకంగా, 452 మంది కార్మికులకు మరోరకంగా, ఇలా కార్మికులను విడగొట్టి తక్కువ వేతనాలతో పని చేయిస్తూ, కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, విమర్శించారు. హార్టికల్చర్ కార్మికులకు ఇచ్చేది కేవలం రూ.11500లు, అందులో రూ.500 కటింగ్, ఈ జీతాలు కూడా మూడు నెలలకొకసారి, రెండు నెలలకొకకసారి ఇవ్వడం వల్ల కార్మికులు అనేక సమస్యలుఏదుర్కొంటున్నారని విమర్శించారు. అదేవిధంగా మన ప్రక్క జిల్లా కరీంనగర్ కార్పొరేషన్ లో ఇదే హార్టికల్చర్ కార్మికులను హరితహారం పేరుతో, కాంట్రాక్టర్ ద్వారా పనిచేస్తూ, రూ.15,500ల ఇస్తున్నారన్నారు. కనీసం ఆ విధంగానైనా ఇవ్వడం లేదు.వాస్తవంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పనిచేసే అన్ని రకాల కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం 2021లో ప్రకటించిన 11వ పీఆర్సీ ప్రకారం రూ.15,600, మధ్యలో 2022 మే 1న పెంచిన వెయ్యి రూపాయలతో కలుపుకొని రూ.16,600 ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.11,500 వారి ముఖాన కొట్టి కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని, వెంటనే వీరికి కరీంనగర్ లో ఇస్తున్నట్టుగా రూ.15,500 ఇవ్వాలని, అవి కూడా బ్యాంకు ద్వారా నెల నెల జీతాలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. లేనట్లయితే నగరవ్యాప్తంగా హార్టికల్చర్ కార్మికులందరిని సమీకరించి కార్పొరేషన్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాల్సి వస్తుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ కార్మికులు డి.స్వప్న, ఎం.సునీత, జి కవిత, కె.రమాదేవి, యూ.అశ్విని, వి. రాధిక. కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


నేడు కేయూలో గ్రంథాలయ దినోత్సవం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ 132 వ జయంతి సందర్భంగా సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు కేయూ కేంద్ర గ్రంథాలయం లో లైబ్రేరియన్స్ డే నిర్వహిస్తున్నట్లు కేయూ లైబ్రరీ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.కృష్ణమాచార్య తెలిపారు. తెలంగాణా గ్రంథాలయ సంస్థ వరంగల్ శాఖ, కేయూ కేంద్ర గ్రంథాలయం, లైబ్రరీ సైన్స్ డిపార్టుమెంట్లతో సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమానికి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి ముఖ్య అతిథిగా, గ్రంథాలయ మెంబర్ ఇంచార్జి ప్రొఫెసర్ షమిత, గ్రంథాలయ విభాగాధిపతి డాక్టర్ రాధికరాణి అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. గ్రంథాలయ విశ్రాంతాచార్యులు కె.రమణయ్య కీలకోపన్యాసం చేస్తారు. ఈసందర్భంగా ఎంఎల్ఐసీ కోర్సులో మొదటి ర్యాంక్ విద్యార్థికి బంగారు పతకం ప్రధానం, ఉత్తమ లైబ్రేరియన్‌కు సన్మానం, ఉత్తమ అవార్డులతో సన్మానించనున్నటుట్ల తెలిపారు. గ్రంథాలయ కోర్సు విద్యార్థులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

విధి నిర్వహణలో సహకరించిన అధికారులకు ధన్యవాదాలు

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో గత ఆరు సంవత్సరాలుగా ఎలాంటి మచ్చ లేకుండా విధుల నిర్వాహణకు సహకరించిన పోలీస్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కానిస్టేబుల్ ఎండి సులేమాన్ అన్నారు. బదిలీలో భాగంగా ఆత్మకూరు నుండి వరంగల్ జిల్లా మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యానని ఆత్మకూరు మండలం ప్రజల సహకారం ఎన్నడు మరవలేనని తెలిపారు.

ఆతండాల ప్రజలను నిరాశపరచిందెవరు.. ?

బోడతండ-జర్పులతండా జీపీలు ఎందుకు కాలేదు.. ప్రత్యేక గ్రామాల కోసం పోరాడుతాం

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గత బీఆరఎస్ ప్రభుత్వ కాలంలో రూప్సింగ్ తండా, రేఖ్య తండ, ఎల్లారిగూడెం, అజ్మీరతండా, జర్పుల తండా, బోడతండలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తించాలని కలెక్టర్ నుండి ప్రభుత్వానికి నివేదిక చేరింది. అయితే ఇటీవల కాలంలో ప్రభుత్వం మండలంలోని నాలుగు కొత్త గ్రామపంచాయతీలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తిస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో జరుపుల తండా, బోడతండ లేకపోవడం ఆ తండా ప్రజలను నిరాశపరిచింది. ఈ నేపథ్యంలో బీచ్ రాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న జర్పుల తండా 2011 జనాభా లెక్కల ప్రకారం ఓటర్లు 582 మంది ఉండగా, జనాభా 750 మంది ఉన్నట్లు తెలిసింది. ఈ తండాలో 210 నివాస గహాలు ఉన్నట్లు సమాచారం. 100శాతం గిరిజన జనాభా కలిగిన తండాగా జర్పులతండ ఉంది. అట్లాగే ఊల్లేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో బోడతండ 2011 లెక్కల ప్రకారం గా ఓటర్లు 230 మంది, జనాభా 550 పైగా ఉన్నట్లు సమాచారం. ఈ రెండు గ్రామపంచాయతీలకు 100శాతం గిరిజన జనాభా కలిగి గ్రామపంచాయతీలుగా ఏర్పాట్లు కావడానికి అవకాశాలు కలిగిన ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు కాకుండా ఎందుకు ఆగినట్టోనని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఈ తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా చేస్తామని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రకటించిన నేతల మాటలు ఏమైనట్లుని తండాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి మా తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ప్రకటించాలని కోరుతున్నారు. లేదంటే ప్రత్యేక గ్రామాల కోసం అవసరమైతే మరోసారి పోరుబాట పడతామని హెచ్చరిస్తున్నారు.

గ్రామపంచాయతీ కాకుండా కుట్ర జరిగింది

జరుపుల ఉపేందర్, జరుపుల తండా వాసి



బీచ్ రాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న జరుపులతండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా కాకుండా మా గ్రామానికి చెందిన కొందరు పెద్దలు వల్ల కుట్ర జరిగింది. వాస్తవానికి 586 ఓటర్లు ఉండగా ,1150 జనాభా కలిగి ఉన్న మా తండాను రెండు ముక్కలుగా విభజించారు. ఇందులో చెరిసగంగా 225 ఓటర్లను ఎల్లారిగూడెంలో కలుపగా, మరికొంత మంది ఓటర్లను బీచ్ రాజు పల్లి గ్రామంలో కలుపుతున్నారు. అంతేగాక గవర్నర్ దగ్గరికి వెళ్లే ముందు మా జీపీ పేరు లిస్టు లేకుండా చేయడం వల్లనే ఇవాళ మా గ్రామం ప్రత్యేక గ్రామముగా గుర్తింపు లేకుండా పోయింది. ఎమ్మెల్యే ఎన్నికల అనంతరం స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మా గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా కావాలని కోరాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కనీసం పోలింగ్ కేంద్రం లేకుండా ఉండేది. సీఎం ఆదేశాల మేరకు జరుపుల తండాలో ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. రాష్ట్రంలో ఇంకా 22 ప్రత్యేక గ్రామపంచాయతీలు కావలసిన ఫైల్ పెండింగ్ లో ఉన్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది, అందులో జరుపులతండా కూడా ఉందనుకుంటున్నాం. మరోసారి ప్రత్యేక గ్రామం కోసం పోరుబాట చేయక తప్పదని ఉపేందర్ స్పష్టం చేశారు.

బోడతండను ప్రత్యేక గ్రామంగా గుర్తించాలి

బోడ శ్రీనివాస్, బోడతండ నివాసి



మండలంలోని ఉల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బోడతండ ప్రజలు ఎన్నో ఏళ్ల నుండి ప్రత్యేక గ్రామముగా ఎదురుచూస్తున్న మా ఆశలను నిరాశలు చేశారని బోడ శ్రీనివాస్ నాయక్ అన్నారు. 230 ఓటర్లు, 550 జనాభా కలిగి బోడతండ 100% గిరిజన జనాభా కలిగి ఉందని, అయినా మా తండాను ప్రత్యేక గ్రామముగా అడ్డుకోవడం న్యాయం కాదని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉల్లేపల్లి గ్రామపంచాయతీకి బోడతండ చాలా దూరంగా ఉందని తెలిపారు. అనేక సంవత్సరాల నుండి మా తండాను ప్రత్యేక గ్రామముగా చూడాలని చదువుకున్న యువకులంతా ఆరాటపడుతున్నారని తెలిపారు. మా తండాలో మాదే రాజ్యం రావాలని కోరారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతత్వంలో డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామం వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

అనారోగ్యంతో వృద్ధుడి ఆత్మహత్య...

నవతెలంగాణ-నడికూడ:



మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన రాస మల్ల కొమురయ్య (80) ఆదివారం ఉదయం 8గంటలకు వారి ఇంటిలో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని అతని కుమార్తె కొత్తపెల్లి విజయ పరకాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం కొమురయ్య భార్య గత రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా కొమురయ్య ఒక్కడే ఒంటరిగా ఇంటిలో ఉండేవాడని అతనికి కూడా అనారోగ్య సమస్యలు రావడంతో జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు చేయడం జరిగిందని పరకాల సీఐ క్రాంతి కుమార్ తెలిపారు.

జిల్లా యువ మోర్చ అధ్వర్యంలో తిరంగ ర్యాలీ

భారీ జాతీయ జెండా ప్రదర్శన.

దాదాపు 1000 మంది విద్యార్థులతో ఘనంగా సాగిన ర్యాలీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలలో ఐక్యత సమగ్రతను పెంపొందించడానకే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రారంభించామని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మరెడ్డి అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా యువ మోర్చ అధ్వర్యంలో తిరంగ ర్యాలీ భారీ జాతీయ జెండా ప్రదర్శన దాదాపు 1000 మంది విద్యార్థులతో ఘనంగా సాగిన ర్యాలీ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారిని స్మరించుకునేందుకు, భారతదేశ 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రజలలో దేశభక్తిని పెంపొందించడానికి కాంగ్రెస్ తప్పులను బహిర్గతం చేస్తూ బిజెపి "హర్ ఘర్ తిరంగ" ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ బీజేపీ యువ మోర్చ ఆధ్వర్యంలో హనుమకొండ భీమారం నుండి కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ వరకు తిరంగా ర్యాలీ చేపట్టారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రజలందరు వారి వారి ఇంటిపై జాతీయ జెండాను ఎగర వేయాలని, వ్యక్తిగత అభిప్రాయాలు, కుల, మత, ప్రాంత అభిప్రాయ బేధాలకన్నా జాతీయభావనే అత్యుత్తమమన్నారు. ప్రతి ఒక్కరూ నా దేశమని భావించినప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుందన్నారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, బిజెపి జిల్లా యువ మోర్చ అధ్యక్షులు తీగల భరత్ గౌడ్, యువ మార్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు తరుణ్ రెడ్డి, దయాకర్, బీజేపీ మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు రత్నా లక్ష్మి, జిల్లా నాయకులు గొరె ఓం ప్రకాష్, మహేందర్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎరుకల దివాకర్, నిఖిల్ చోప్రా, యువ మోర్చ నాయకులు హరీష్, మూల రాము, మురళీ, వెంకట్రమణ, రాజు, శివ, కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు నిధుల కరువు..

8 నెలలుగా పైసా రాని వైనం

ఇబ్బందులు పడుతున్న జీపీ కార్యదర్శులు

నవతెలంగాణ-చిట్యాల



ఫైల్

గత 8 నెలల నుండి పంచాయతీలకు నిధులు రాకపోవడంతో పంచా యతీ కార్య దర్శులు తీవ్ర ఇబ్బ ందులు ఎదు ర్కొం టున్నారు. చిట్యాల మండల వ్యాప్తంగా 25 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కానీ, నిధు లు లేక, పెండింగ్ బిల్లులు రాక పాలన అధ్వానంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీపీలను అభివృద్ధి పరిచేందుకు అప్పటి సర్పంచులపై అధికారులతో ఒత్తిడి పెట్టి గ్రామాల్లో పనులు చేయించింది. కానీ, చేసిన పనులకు బిల్లులు రాక మాజీ సర్పంచులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర సర్పంచ్ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేశారు. అయినా ప్రభుత్వం స్పందించలేదు. ఈ క్రమంలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం స్పెషలాఫీసర్లను నియమించింది. దీంతో ఈ భారం అంతా జీపీ కార్యదర్శులపై పడింది. పాలన పారిశుద్ధ పనులు నర్సరీ సిబ్బంది జీతాలు పంచాయతీ నిర్వహణ ఖర్చుల భారం పంచాయతీ కార్యదర్శులపై పడింది. దీంతో పెట్టిన నిధుల డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 8నెలలుగా పైసా రాకపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక జీపీలను పట్టించకపోవడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జీపీలకు రాష్ట్ర నిధులు, కేంద్ర నిధులు రాకపోవడంతో జీపీల పరిస్థితి అధ్వానంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక జీపి ల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మాజీ సర్పంచులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేసిన పనుల పెండింగ్ బిల్లులు రాకపోవడం తమకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సర్పంచుల పెండింగ్ బిల్లులు జీపీలకు నిధులు మంజూరు చేస్తేనే గ్రామపంచాయతీ పాలను గాడిలోపు ఉంటుందని పలువు ప్రజలు చర్చించుకుంటున్నారు. సర్పంచులకు పదవీకాలం కూర్చోవడంతో ప్రభుత్వం స్పెషలాఫీసర్ నియమించింది కానీ ఎలాంటి నిధులు మంజూరు చేయకపోవడం పట్ల పంచాయతీ కార్యదర్శులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాము చిన్న జీతాలు తీసుకుని జీవనం కొనసాగిస్తున్నాము అప్పులు తెచ్చి గ్రామపంచాయతీ నిర్వహణ ఎలా చేయాలని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీపి లకు నిధులు మంజూరు చేయాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-నడికూడ



దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని కంటాత్మకూర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దామెర పోలీసులు వెళ్లి వారిని పట్టుకుని వారి వద్ద నుండి రూ.1,150 రూపాయలు, రెండు సెల్ ఫోన్లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు దామెర ఎస్.ఐ. కొంక అశోక్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కంటాత్మకూర్ గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు బాయి కుమారస్వామి, బాయి శివకుమార్, చిన్న రాజయ్య, గండి సమ్మయ్య, బాయి అన్విత్‌రాజ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొంక అశోక్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
సోమవారం ఆగస్టు 12, 2024 www.navatelangana.com



సేవాలాల్ సేన మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా శారదనాయక్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సేవాలాల్ సేనా మహిళా విభాగం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలిగా దరావత్ శారదభాయిని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్ నియమించారు. జిల్లాలోనీ మహిళా లంబాడీల హక్కుల సాధనకు శారద భాయి చేసిన పోరాట ఫలితంగా ఈనెల 9వ తేదీన హైదరాబాదులోని జగ్జీవన్‌రావు భవనంలో జరిగిన గిరిజన మహాసభలో ఆమెను నియమించి, నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శారదభాయి మాట్లాడుతూ.. జిల్లాలో మహిళా లంబాడి కులస్తులకు తాను చేసిన సేవలు గుర్తించి అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు రాంబాబు నాయక్‌తోపాటు రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గూగులోత్ సంతోష్ నాయక్ సేవాలాల్ సేన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.



మేడిగడ్డ లక్ష్మి బ్యారేజ్‌కి తగ్గిన వరద

ఔట్ ఫ్లో 2,89,710 క్యూసెక్కులు

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్వహించిన మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద ఎగువన తెలంగాణ, మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో ప్రాణహిత నుంచి వరద వచ్చి చేరుతోంది. మేడిగడ్డ బ్యారేజ్‌కి వరద క్రమంగా తగ్గుముఖం పడుతోంది. దీంతో బ్యారేజీకి 2లక్షల89వేల710 క్యూసెక్కుల మేర వరద వస్తోంది. జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ సూచన మేరకు అన్ని 85 గేట్లు ఎత్తి ఉంచారు. దీంతో అదేస్థాయిలో వరదను దిగువకు వదులుతున్నారు. ప్రవాహం మరింత తగ్గే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. కాళేశ్వరం వద్ద గోదావరి తగ్గుముఖం పడుతుంది అన్నారం సరస్వతి బ్యారేజ్ లోకి వచ్చిన నీరు వచ్చినంత 66గేట్లు ఎత్తివేసి దిగవకు వదులుతున్నారు.

గుడాల శ్రీనివాస్ ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మంచిర్యాల జిల్లా చెన్నూరులో ఆదివారం పేద ప్రజల ఆరోగ్యం కోసం హిందూ సేవక్ సమాజ్ ఫౌండేషన్ రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు సంస్థను ఏర్పాటు చేశారు. ఆదివారం చికిత్స కార్యాలయాన్ని ప్రారంభించారు. కాగా పేదలకు ఉచిత అంబులెన్స్ వాహనం కొనుగోలు కోసం మహదేవపూర్ తాజా మాజీ జెడ్పీటీసీ భర్త ప్రజా సేవకుడు గుడాల శ్రీనివాస్ రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

యోగాలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

నవతెలంగాణ-మహదేవపూర్

యోగాలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని యోగ గురువు శ్రీనివాస్ చారి, ప్రజా సేవకుడు గుడాల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం యోగా కార్యక్రమం నిర్వహించారు. మనిషి ధ్యానంతో పాటు ఆరోగ్యంగా ఉండాలన్నారు.

గాజురాంపల్లిలో మంచినీళ్లకు తీవ్ర ఇబ్బందులు



నవతెలంగాణ-మహదేవపూర్

మహా ముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గాజురాంపల్లిలో మూడునాలుగు రోజులు నుండి తాగునీరు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్తులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. నీటికోసం మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తాగునీటి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు.

మల్హర్‌రావు జయంతిని విజయవంతం చేయాలి

మాజీ సర్పంచ్, మాజీ జెడ్పీటీసీ పద్మ శ్రీనివాసరావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల మాజీ ఎంపీపీ, ప్రజా నాయకుడు బెల్లంకొండ మల్హర్‌రావు 60వ జయంతి వేడుకలు నేడు మండలంలోని కొయ్యూర్ గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని మాజీ సర్పంచ్, మాజీ జెడ్పిటిసి గొనె పద్మ శ్రీనివాస్ రావు దంపతులు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్, మాజీ జెడ్పి చైర్మన్ జక్కుశ్రీహర్షిణి రాకేష్ హాజరవుతారని అన్నారు. మండల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, మలహార్‌రావు బంధువులు మిత్రులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహాదేవపూర్ మండల విద్యుత్తు ఏఈ శ్రీకాంత్


నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని పెద్దంపెట్ సబ్‌స్టేషన్ పరిధిలోని అంబట్ పల్లి, పెద్దంపెట్ గ్రామలో నేడు 33కేవీలైన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 9:00గంటల నుండి మధ్యాహ్నం12:30గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని మహాదేవపూర్ మండల విద్యుత్తు ఏఈ శ్రీకాంత్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

13న హైదరాబాద్‌కు తరలిరావాలి

వర్గీకరణ సాధించి తెలుగు గడ్డపై అడుగుపెడుతున్న మందకృష్ణ మాదిగకు ఘనస్వాగతం పలకటానికి మండల కేంద్రంలోని మాదిగలు ఉప కులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఎన్నో కష్టనష్టాలు చేదించి ఉద్యమం అంటే మందకృష్ణ మాదిగ అనే విధంగా ఉద్యమాలు చేసిన మహావీరుడు అని కొనియాడారు. ఎస్సీల ఎస్టీల రిజర్వేషన్లపై అలుపెరుగని పోరాటం చేసిన మందకష్ణ మాదిగ కు స్వాగతం పలకేందుకు తరలిరావాలని కోరారు.

రేగొండ నూతన ఎస్సైగా సందీప్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి డెస్క్

రేగొండ నూతన ఎస్సైగా ఎస్ సందీప్ కుమార్ ఆదివారం బాధ్యతలను చేపట్టారు. గతంలో రేగొండ ఎస్సైగా పని చేసిన ఎన్. రవికుమార్ బదిలీపై భూపాలపల్లి ఎస్పీ అటాచ్‌గా వెళ్లడంతో, అసిఫాబాద్ జిల్లా జైనూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న సందీప్ కుమార్ రేగొండ ఎస్సైగా బాధ్యతను స్వీకరించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను, పరిరక్షించేందుకు కషి చేస్తానని అన్నారు. అలాగే మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామాల్లో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

తాడిచెర్లలో విష జ్వరాలు... ఎస్సీ కాలనీ విలవిల

పారిశుధ్య లోపం, కలుషిత నీరే కారణమా ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల విష జ్వరాలతో తల్లడిల్లి పోతోంది. గ్రామంలో ఏ ఇంటిని చూసినా ఒకరిద్దరు వ్యాధుల బారిన పడ్డారు. గ్రామంలో ఎక్కువగా ఎస్సీకాలనీలో గత నాలుగైదు రోజుల నుంచి వ్యాధులు సోకడం ప్రారంభమైందని గ్రామస్తులు చెబుతున్నారు. జ్వరం, కీళ్లు, శరీరమంతా నొప్పులు, దద్దుర్లతో బాధపడుతున్నట్లు పలువురు చెబుతున్నారు. కీళ్ల నొప్పులతో కూర్చుంటే లేవ లేక, నడవలేక పోతున్నారు. రోజుల తరబడి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నా నయం కావడం లేదని వాపోతున్నారు. వ్యాధి సోకిన వారు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స పొందుతున్నారు. విష జ్వరాలకు మిషన్ భగీరథ నీరు కలుషితం కావడం ఒక కారణమైతే, పారిశుధ్య లోపమే మరో కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీల్లో చెత్త, చెదారం, రోడ్లపై మురుగు నీరు ప్రవహించడంతో అపరిశుభ్రంగా మారి దోమలు, పందులు ఎక్కువగా కావడంతో విష జ్వరాలు ప్రబలుతున్నాయని, అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.





ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నాం : వినోద, మహిళ



మా ఇంట్లో ఉన్న అందరం వ్యాధులతో బాధపడు తున్నాం. ఆస్పత్రికి వెళ్లి ఇంజక్షన్ తీసుకోవడం, సెలైన్ ఎక్కించుకొని తిరిగి వస్తున్నాం. కానీ, వ్యాధి నయం కావడం లేదు. తీవ్ర అవస్థలు పడుతున్నాం.

జ్వరం, కీళ్ల నొప్పులు : బాణమ్మ మహిళ



గ్రామంలో అందరూ రోగాలతో బాధపడుతున్నారు. నాకు జ్వరం, కీళ్ల నొప్పులు ఉన్నాయి. కొన్ని రోజుల నుంచి ఆస్పత్రికి వెళ్లి వస్తున్నా నయం కావడం లేదు. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, తగిన మందులు ఇవ్వాలి.

పారిశుద్ధ్య పనులు చేపడుతున్నాం

గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరం చేశాం. దోమల నివారణకు మందును పిచికారి చేయిస్తున్నాం. మురుగు కాల్వల వెంట బ్లీచింగ్ పౌడర్ను చల్లిస్తున్నాం. వాటర్ ట్యాంకు శుభ్రం చేయించే పనులు చేపట్టాం.

-రాజు, తాడిచెర్ల ఇన్‌చార్జి కార్యదర్శి

ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం(సీఐటీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి



ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్‌లో ఎం చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి సుధాకర్ హాజరై ప్రసంగించారు. ఐకేపీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఐకేపీ ఉద్యోగుల పట్ల అధికారుల వేధింపులు ఆపాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలని కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఐకెపి ఉద్యోగులు అందర్నీ పర్మినెంట్ చేయాలన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రమాదంలో చనిపోయిన ఐకేపీ ఉద్యోగులకు రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. ప్రభుత్వాలు సమస్యలు పరిష్కరించకుంటే రాబోయే కాలంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రభుత్వాల మీద ఒత్తిడి పెంచడం కోసం ఈనెల 28న పీడీఆఫీసు ముందు ధర్నా నిర్వహిస్తున్నామని, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సంఘం నూతన కమిటీ ఎన్నిక...

జయశంకర్ భూపాలపల్లి నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా ఎం చంద్రశేఖర్, జిల్లా కోకన్వీనర్ గా ఏ ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులుగా జి సంపత్, ఎం శారద, ఎస్ సంపత్, రోజా, శ్రీదేవి, భారతి, రాజమణి, పద్మ రజిత, రాధిక, సరిత, శ్రీదేవి, సావిత్రి, రజిత తదితరులు ఎన్నికయ్యారు.

వయనాడ్ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలి

జిల్లా కేంద్రంలో విరాళాల సేకరణ

సీపీఐ పట్టణ కార్యదర్శిసోతుకు ప్రవీణ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



వయనాడ్ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సొతూకు ప్రవీణ్ అన్నారు. ఆదివారం కేంద్రంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వయనాడ్ బాధితుల కోసం విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వయనాడ్ పర్యటన చేయగా ఇంతవరకు జాతీయ విపత్తుగా ప్రకటించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. కేరళ వయనాడ్ బాధితులకు అండగా సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వర్తక వ్యాపార దుకాణాలలో విరాళాలు సేకరించి కేరళ సీఎం సహాయ నిధికి పంపించడం జరుగుతుందని తెలిపారు. సినీ నటులు, క్రికెట్ క్రీడాకారులు, వ్యాపార సంస్థలందరూ కేరళ వరద బాధితులకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కమిటీ నాయకులు నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, యాకూబ్ భాష, పీక రవి, గోనెల తిరుపతి,ఏకు రాములు, గోలి లావణ్య, పుప్పల వనిత, గడ్డం స్వరూప,వాసం రజిత, శ్రీలత, రజిత, చందన తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవిసత్యనారాయణకు ఫర్టిలైజర్స్ అసోసియేషన్ సన్మానం

నవతెలంగాణ-చిట్యాల

ఇటీవల వ్యవసాయ మార్కెట్ నూతన చైర్‌పర్సన్‌గా నియామకమైన గుమ్మడి శ్రీదేవిసత్యనారాయణను ఆదివారం చిట్యాల మండల కేంద్ర శివారు క్రోసూరు పల్లి గ్రామంలో చైర్‌పర్సన్ ఇంటి వద్ద ఫర్టిలైజర్ షాప్ యజమానులు, ఫీల్డ్ అసిస్టెంట్లు శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఫర్టిలైజర్ షాప్ యజమానులు బుర్ర సదయ్య పువ్వాటి హరికృష్ణ, రమేష్ తిరుపతి శ్రీనివాస్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



బ్యాంకు ముందు రాత్రి నుంచే పడిగాపులు

నవతెలంగాణ-భూపాలపల్లి డెస్క్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ లో భాగంగా సబ్సిడీ పొందిన రైతులు గ్రామాల వారీగా వారి సబ్సిడీని బ్యాంక్ ఖాతాలో జమ చేసుకొని మళ్లీ కొత్త రుణాల కోసం బ్యాంకు ముందు రైతులు బారులు తీరిన సంఘటన ఆదివారం మండల కేంద్రంలోని ఏపీజీబీ గ్రామీణ బ్యాంకు ముందు దర్శనమిచ్చింది. రైతుల ఆవేదన మేరకు ఒక గ్రామానికి రోజువారీగా 25 మంది రైతులకు పంట రుణం వేస్తున్నామని బ్యాంక్ అధికారులు చెబుతున్నారు. దీంతో తిరుమలగిరి గ్రామానికి చెందిన రైతులు సబ్సిడీ వస్తదో రాదోని ఆవేదనతో బ్యాంకు ముందు రాత్రి 10 గంటల సమయంలో క్యూ లైన్ లో పడిగాపు కాస్తున్నారు.



ఇప్పటికైనా బ్యాంకు అధికారులు చొరవ చూపి రోజువారి గ్రామాల వారిగా పంట రుణాలు వారి ఖాతాలో జమ చేసి కొత్త రుణాలను ఇప్పించాలని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



అంబేద్కర్ సంఘం అంబటిపల్లి గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

గ్రామశాఖ అధ్యక్షుడిగా పత్తి మల్లేష్

నవతెలంగాణ-మహదేవపూర్

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అంబటిపల్లి నూతన గ్రామశాఖ అధ్యక్షుడిగా పత్తి మల్లేష్‌ను ఉపాధ్యక్షులు గుజ్జుల శంకర్ ప్రధాన కార్యదర్శిగా దుంద్ర రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం అంబేద్కర్ సంఘం మహాదేవపూర్ మండల అధ్యక్షులు మెరుగు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం స్టేట్ ప్రెసిడెంట్ కే వినయ్‌కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రతి గ్రామంలో అంబేద్కర్ సంఘం నూతన నిర్మాణాలు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను చైతన్య పరుస్తూ నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగాల రామయ్య, మండల ప్రధాన కార్యదర్శి మోటం వెంకటేశ్వర్లు, మెరుగు నరసింహస్వామి, గ్రామస్తులు మేడిపల్లి వెంకటస్వామి, రాసపల్లి నాగరాజు, తాళ్లపల్లి శేఖర్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పరామర్శ



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని నవాబుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేరెళ్ల సమ్మన్న తల్లి నేరెళ్ల ఓదెమ్మ ప్రమాదవశాత్తు శనివారం మృతిచెందింది. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి పరామర్శించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, చిట్యాల మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి -సత్యనారాయణ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పింగళి జ్యోతి, చిట్యాల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, ఓబీసీ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కాళేశ్వరం దేవస్థానం మాజీ డైరెక్టర్ ఓడేటి పద్మ మాతృమూర్తి మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన ఓడేటి రామక్క అనారోగ్యంతో మరణించింది. ఆదివారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోట రాజ బాబు, మహాదేవపూర్ పీఏసీఎస్ చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి, మహాదేవ పూర్ తాజా ఎంపీటీసీ-2 ఆకుతోట సుధాకర్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కటకం అశోక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారంలో...

మహా ముత్తారం మండలం మండలం కనుకునూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన పూసాల బతుకమ్మ బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బోర్ల గూడం కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదాటి సుగుణాకర్ రావు, భూఖ్య భాస్కర్ నాయక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



ఈనెల 18న టీపీటీఎఫ్ విద్యా సదస్సు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఆగస్టు 18న నిర్వహించే టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగే విద్యా సదస్సు, ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుల అభినందన సభను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం యూనియన్ కార్యాలయంలో ఈ మేరకు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి. శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాల విద్యా రంగంలో గడిచిన 9 సంవత్సరాలుగా పదోన్నతులు లేకపోవడం వల్ల అనేకమంది ఉపాధ్యాయులు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ పదోన్నతి పొందకుండానే ఉద్యోగ విరమణ పొందారన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ప్రతి సంవత్సరం నిర్వహించవలసిన ప్రమోషన్లు నియామకాలు 15లో ఒకే ఒక్కసారి మాత్రమే నిర్వహించడం వల్ల సబ్జెక్టు టీచర్లు లేక విద్యా ప్రమాణాలు దెబ్బతిన్నాయని, ఖాళీగా ఉన్న సబ్జెక్టు టీచర్లు ప్రధానోపాధ్యాయులు భర్తీ చేయడానికి గత జూన్, జూలై మాసాలు భారీ సంఖ్యలో పదవులు కల్పించడం, సుదీర్ఘకాలం తర్వాత బదిలీ నిర్వహించడం అభినందనీయమన్నారు. గత ముఖ్యమంత్రి ప్రకటించిన పదివేల పీహెచ్ఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి బి.ఎడ్ అర్హతలు ఉన్న ఎస్జీటీలకు ప్రమోషన్ కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మయ్య, ఎస్ఎంఎస్ రాజులు మాట్లాడుతూ టీపీటీఎఫ్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు, ఉద్యోగ విరమణ ఉపాధ్యాయులకు ఆత్మీయ అభినందనలు తెలుపడానికి అభినందన సభ ఉపాధ్యాయుల కర్తవ్యాలను గుర్తు చేస్తూ వారిని కార్యోన్ముఖులను చేయడానికి ఈనెల 18న స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాలలో మధ్యాహ్నం రెండు గంటలకు విద్యా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. అంకుషావలి, వజ్రయ్య, శ్రీహరి, బానోతు ఎంకన్న, రాజారెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి: టీపీటీఎఫ్

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్

లింగాలఘనపురం శాఖ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘనపురం

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల వజ్రయ్య, జిల్లా కార్యదర్శి ఉప్పల శ్రీహరిలు సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆదివారం మండల టీపీటీఎఫ్ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు ఎం.గణేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరిగింది. మండలంలోని ఉపాధ్యాయులు , జిల్లా బాధ్యులు హాజరయ్యారు. రెండు సంవత్సరాల కాలపరిమితిలో లింగాల గణపురం మండల శాఖ పక్షాన మండల కమిటీ నిర్వహించిన పనుల, ఆర్థికనివేదికను ప్రధాన కార్యదర్శి శివకుమార్ ప్రవేశపెట్టారు. నూతన మండల శాఖ ఎన్నికలు జిల్లా ఎన్నికల పరిశీలకులుగా ఉప్పల శ్రీహరి, మండల నిర్మాణ బాధ్యులు వజ్రయ్యలు నిర్వహించారు. అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. నూతన టీపీటీఎఫ్ మండల కమిటీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ కళ్లెం ప్రధాన కార్యదర్శి రాజయ్య, చీటూర్ ఉపాధ్యక్షులుగా ఎండీ.ఖాసీం వనపర్తి, భారతమ్మ కళ్లెం, కార్యదర్శులుగా శ్రీనివాసాచారి కుందారం, సత్యనారాయణ కళ్లెం, భాస్కర్ కుందారం, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా రాములు లింగాలగణపురం, మధుసూదన్‌రెడ్డి కొత్తపలి , ఆడిట్ కమిటీ కన్వీనర్ నర్సింహరావు, శీనివాస్ బాబు అకాడమిక్ సెల్ కమిటీ కన్వీనర్ గాఉప్పలయ్య, తిరుపతయ్య కార్యవర్గ సభ్యులుగా వీరయ్య జోతీర్మయి, నరేందర్‌యాదవ్, ప్రమీలారాణిలే ప్రమాణ స్వీకారం చేశారు. ఈసమావేశం పలు తీర్మాణాలు చేశారు. ప్రాథమిక పాఠశాల లో పీఎస్‌హెచ్ఎంపోస్టులు 10 వేలు మంజూరు చేసి బీఈడీ, డీఈడీ చేసిన ప్రతి ఒక్కరికీ సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలి.బదిలీలు 2023 లో ఎస్జీటీ చాలా మంది సాంకేతిక కారణాల తో తప్పుడు ఆప్షన్ లో నమోదు చేసి, అనుకూలం లేని స్థానాల కేటాయింపు ఆన్ లైన్ ద్వారా జరిగిన వారికి లెఫ్ట్ ఓవర్ ఖాళీల లో తిరిగి ఆర్డర్లు ఇవ్వాలి. ఏకీకృత సర్వీసు రూల్స్ కు తొందరగా మోక్షం కల్గించి గత 20 సంవత్సరాల నుండి ఆగిపోయిన పదోన్నతులు కల్పించాలి. తద్వారా వచ్చే పర్యవేక్షణ అధికారుల వలన విద్యా వ్యవస్థ చక్కదిద్దబడుతుందన్నారు. మన ఊరు-మన బడిలో అర్థాంతరంగా ఆగిపోయిన పెండింగ్ పనులు వెంటనే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా పూర్తి చేయాలి.

పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తాం



నవతెలంగాణ-బచ్చన్నపేట

పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని పడమటి కేశవపూర్ గ్రామ యువజనులు పేర్కొన్నారు. ఆగస్టు 14న జరుగబోయే యువజన కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా మండల అధ్యక్ష పదవికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధినాయకత్వం బలపరిచిన ఎద్దు హరీష్ గెలుపు కోసం ఆదివారం పడమటి కేశవాపూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాయిత గణేష్, గ్రామ అధ్యక్షులు చల్ల సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మండల పార్టీ అధ్యక్షులు నూకల బాలరెడ్డి , అభ్యర్థి ఎద్దు హరీష్, పార్టీ సీనియర్ నాయకులు ఆరుగొండ పరశురాములు, జంగిటి విద్యనాథ్, నిమ్మ సంజీవరెడ్డి, నిమ్మ బాల్‌రెడ్డి, గ్రామ శాఖ జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల నర్సింహులు, మాసాపేట రవీందర్ రెడ్డి, జ్యోతి భాస్కర్, ఇమ్మడి తిరుపతిరెడ్డి, బాలినే రాజేష్, చెవుల రాజేష్ పొన్నం శ్రీకాంత్ గ్రామ కమిటీ సభ్యులందరూ పాల్గొని హరీష్ గెలుపు కోసం కృషి చేస్తామని, పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ పనిచేస్తామని హామీ ఇచ్చారు.

పెద్ది కృష్ణమూర్తికి మాతృ వియోగం..

పరామర్శించిన పలు పార్టీల నాయకులు

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలకేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మాతృమూర్తి పెద్ది లచ్చుమ్మ(80) ఆదివారం ఉదయం మరణించారు. మండల కేంద్రంలోని పెద్ది కృష్ణమూర్తి ఇంటి వద్ద లచ్చుమ్మ భౌతికదేహానికి పలు పార్టీల నాయకులు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అందులో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, పాలకుర్తి నియోజకవర్గంలోని ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, ఆయా గ్రామాల అధ్యక్షులు, యూత్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

సీఐని కలిసిన నాయకులు

నవతెలంగాణ- స్టేషన్ ఘనపూర్



నూతనంగా డివిజన్ పరిధిలోని రఘు నాథపల్లి సీఐగా ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆదివారం నియోజక వర్గ నాయకులు మాజీ జడ్పీ టీసీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజక వర్గ మాజీ నాయకులు ఆకుల కుమార్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీపతిపల్లి గ్రామానికి పూర్తి సహకారం: ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



చిల్పూర్ మండలంలోని శ్రీపతి పల్లి గ్రామానికి చెందిన పార్టీ ముఖ్య కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కడియం మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని, గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈకార్యక్రమంలో మల్లారెడ్డి, షకీల్, కర్ణాకర్‌రెడ్డి, గుగులోత్ రాజు, గొంగిడి క్రిష్ణమూర్తి, కావటి రాజు, భైరి సత్యనారాయణ, వల్లపు కనుకయ్య, కర్నాకర్, బాపు రాజు, సురేష్, సాంబరాజు, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతో అన్నదాతల ఆందోళన..



తీసుకున్న రుణం మాఫీ కాక ఇబ్బందుల్లో రైతులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతో అన్నదాతలు లబోదిబో మంటున్నారు. రైతులు తీసుకున్న రుణాలు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం 2018 డిసెంబర్ నుండి 2023 డిసెంబర్ 9 వరకు తీసుకున్న రుణం చూపెట్టకుండా తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించినప్పటికి బ్యాంకు అధికారుల అత్యుత్సాహంతో తీసుకున్న రుణాలను డిసెంబర్ 7న చెల్లించినట్లు చూపెట్టి 9న తక్కువగా రుణాలు ఉన్నట్లుగా ప్రభుత్వానికి నివేదించి తిరిగి డిసెంబర్ 11 అంతకు ముందు తీసుకున్న రుణాల ఖాతాలోకి తిరిగి జమ చేయడంతో రైతులు తీసుకున్న రుణాలు మాఫీ కాకుండా తక్కువగా మాఫీ కావడంతో బచ్చన్నపేట రైతులు లబోదిబోమంటున్నారు. మండల కేంద్రంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో మేనేజర్ అత్యుత్సాహం చూపడంతో ఈ విధంగా జరిగిందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇదంతా చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కావాలని బ్యాంకుల తోటి ముందస్తుగా సమావేశమై వారి తోటి సంప్రదింపులు జరిపి విధి విధానాలను ఖరారు చేసిందా అనే అనుమానం వ్యక్తం అవుతుంది. ఏది ఏమైనప్పటికీ బచ్చన్నపేట సెంట్రల్ బ్యాంకులో ఉన్న అటువంటి సిబ్బంది నిర్లక్ష్యం వల్లనా లేక ప్రభుత్వ ఆదేశాల మేరకే ఇలా జరిగిందని మరికొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పూర్తి కథనం ప్రకారం..

మండల కేంద్రంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో మండల పరిధిలోని గ్రామాల రైతులు క్రాఫ్ లోన్లు తీసుకుంటూ ఉంటారు. ఆ లోన్లను తిరిగి 11 నెలలకు రెన్యూవల్ చేసుకుంటూ ప్రతి సంవత్సరం బ్యాంకు నిబంధన మేరకు క్రాఫ్ లోను పెంచుకుంటూ తిరిగి చెల్లించుకుంటూ వెళ్తున్న రైతులకు 2014 తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డప్పుడు రైతులను రుణ విముక్తులను చేస్తామని చెప్పడంతో అప్పటినుండి ఇక్కడ రైతులు ఎంతో ఆశతో రుణమ విముక్తులు అవుతూ తిరిగి బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుంటూ ప్రతి సంవత్సరం చెల్లిస్తున్నప్పటికీ తిరిగి 2018లో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినప్పుడు మరల లక్ష రూపాయల లోను మాఫీ చేస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు కాలయాపన చేసి తిరిగి 2023 సంవత్సరంలో ఎన్నికలు సమీపిస్తుండడంతో అప్పటికప్పుడు కొంతమందికి ఆదరాబాదరగా లక్ష రూపాయలు రుణమాఫీ చేసింది. అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో రూ.రెండు లక్షల మాఫీ చేస్తామని ఎన్నికల హామీ గుప్పించడంతో 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వెనువెంటనే లోక్‌సభ ఎన్నికలు కూడా రావడంతో ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కేంద్ర ఎన్నికల సమయంలో ఒట్లు పెట్టి తన మాటను నిలుపుకునేందుకు రూ.రెండు లక్షలను 2018 జులై నాడు లక్ష రూపాయల లోపు వాటికి నిధులను విడుదల చేశారు. తిరిగి రూ.1,50,000 లోపు ఉన్న వారికి జూలై 31న నిధులను విడుదల చేశారు. అయితే రూ.లక్ష లోపు ఉన్న రైతులు బ్యాంకుల వద్దకు పోవడంతో వారికి ఇక్కడి బ్యాంకు అధికారులు మాఫీ వచ్చిన వారి నుండి, చార్జెస్, ఇంట్రెస్ట్ ల పేరుతో దండుగా దండుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వాటికి సంబంధించిన వివరాలు తెలియ పరచకపోవడంతో కొందరు రైతులు చేసేది ఏమీ లేక మాఫీ వచ్చిన సంబరంలో బ్యాంకు అధికారులు చెప్పిన కాడికి బ్యాంకులో తమ ఖాతాల నెంబర్లు జమ చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే ఒక రైతు మండలంలోని చినరాంచర్ల గ్రామానికి చెందిన చింతకింది రజిత సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బచ్చన్నపేట బ్రాంచ్ లో గతంలో రూ.80000 రుణం పొంది ఉంది. దీనికి బ్యాంకు సిబ్బంది ప్రతి మూడు నెలలకు ఆరు నెలలకు ఒకసారి క్రాఫ్ లోన్ మిత్తి కూడా తన సేవింగ్ ఖాతా నుండి కట్ చేసుకుంటూ వస్తున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9 ప్రామాణికం చేయగా బ్యాంకు అధికారుల అత్యుత్సాహంతో డిసెంబర్ 7న తన సేవింగ్ అకౌంట్ నుండి రూ.58 వేలను తన క్రాఫ్ లోన్ ఖాతాలోకి జమ చేసి డిసెంబర్ 9న రూ.23524 బాకీ ఉన్నట్లుగా వ్యవసాయ శాఖకు నివేదన చేశారు. అనంతరం డిసెంబర్ 12న తిరిగి అదే క్రాఫ్ లోన్ ఖాతా నుండి అప్పు ఇస్తున్నట్లుగా చూపి తిరిగి సేవింగ్ అకౌంట్ లోకి రూ.58 వేలు జమ చేశారు. ఈ ఐదు రోజుల కాలంలోనే సంబంధిత రైతు బ్యాంకుకు వెళ్లలేకపోవడంతో తనకు వివరాలు తెలియ రాకుండా పోయింది. ఇప్పుడు రుణమాఫీ కావడంతో తన పేరు రుణమాఫీ లిస్టులో రావడంతో బ్యాంకుకు వెళ్లి తాను చెల్లించాల్సిన క్రాఫ్ లోన్ బాపతివి ఏమైనా బాకీ ఉంటే కట్టుదామని బ్యాంకు అధికారులను అడగగా నీకు రూ.23,524 మాఫీ వచ్చింది. ఇంకను రూ.80000 బ్యాంకుకు బాకీ ఉన్నారని బ్యాంకు అధికారులు చెప్పడంతో ఒక్కసారిగా గుండె పగిలినట్టు అయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నేను తీసుకున్నది రూ.80000 అయితే రూ.23525 ఎట్లా వస్తది అని బ్యాంకు అధికారులను అడగడంతో మీరు అగ్రికల్చర్ ఆఫీసర్ ను సంప్రదించాలని బ్యాంకు సిబ్బంది సమాధానం చెప్పారన్నారు. తిరిగి వ్యవసాయ అధికారి వద్దకు వెళ్లడంతో మాకు ఏమీ సంబంధం లేదు అంతా బ్యాంకు వాళ్లు ఏ రకంగా పంపిస్తే ఆ రకంగా మీకు మాఫీ వచ్చిందని తిరిగి సమాధానం చెప్పడంతో ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో లబోదిబోమని మొత్తుకునే పరిస్థితి ఏర్పడింది. ఇలా మండలంలోని క్రాఫ్‌లోన్ బాధితులు వందల ఖాతాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఎవరైనా గట్టిగా నిలదీస్తే వారికి తిరిగి అప్లికేషన్ పెట్టండి అప్లికేషన్‌లో మేము బ్యాంకుకు వచ్చి రెన్యూవల్ చేయమని అడిగితేనే చేశారని, మాకు రిటర్న్‌గా రాసి ఇవ్వమని బ్యాంకు మేనేజర్ విస్తు పోయే సూచనలను ఇస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బ్యాంకులో జరుగుతున్న అవకతవకలను గుర్తించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు.

గతంలో తీసుకున్న అప్పునే ఇప్పుడు చూపిస్తున్నారు

చింతకింది రజిత



మేము గతంలో తీసుకున్న అప్పును ప్రతి 11 నెలలకు ఒకసారి రెన్యూవల్ చేసే వాళ్లమని ఈ సంవత్సరం కూడా 11 నెలలు కాలేదు కదా అనే ఆలోచనతో ఉన్నామని ఈ మధ్యనే ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకంలో మా పేరు ఉన్నప్పటికీ మాకు ఉన్న రుణ మొత్తం కాకుండా కేవలం రూ.23,524 మాఫీ వచ్చిందని అధికారులు చెబుతున్నారు. ఇదేమని అడిగితే నువ్వు మళ్ళీ అప్లికేషన్ రాసి ఇవ్వు నేను పై అధికారులకు పంపిస్తాను అని సమాధానం చెబుతున్నాడు. ఇప్పటికైనా నాకు న్యాయం చేయాలని ఆమె తన గోడను వెలిబుచ్చారు.

ఖాతాల్లో అవకతవకలు జరిగిన రైతులు అప్లికేషన్లు పెట్టుకోవాలి

మేనేజర్ శంకర్



తమ ఖాతాలకు సంబంధించిన ఏమైనా తప్పు ఒప్పులు జరిగినచో తిరిగి అప్లికేషన్ పెట్టినట్లయితే నేను పైఅధికారులకు పంపిస్తానని మీసమస్యను పరిష్కరించే విధంగా చూస్తాను.

బ్యాంకు అధికారులు రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

పిన్నింటి నారంరెడ్డి, జిల్లా కిసాన్ కోఆర్డినేటర్



బ్యాంకులలో రుణాలు తీసుకున్న రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ఖాతాలను సక్రమంగా నిర్వహించి అట్టి ఖాతాలను ప్రభుత్వ వ్యవసాయ శాఖకు అందించే బాధ్యత బ్యాంకు అధికారులు తీసుకోవాలని వారు తప్పులు చేసి రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరి ంది కాదని ఇప్పటికైనా బ్యాంకు అధికారులు బ్యాంకుల్లో అవగాహన ఉన్న సిబ్బందిని సమకూర్చుకొని లావాదేవీలు సక్రమంగా నిర్వహించి రైతులకు ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు. ఇలాంటి తప్పిదాలు జరిగినటువంటి బ్యాంకు అధికారులను ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు క్రీడల పోటీలు: కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు, పాత్రికేయులకు క్రీడల పోటీలు మండల, జిల్లా స్థాయిలలోనూ నిర్వహిస్తున్నందున అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణం కల్పించాలన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన వారు జిల్లా స్థాయిలో పాల్గొనవచ్చునని తెలిపారు. బ్లాక్ ఈనెల 12, 13వ తేదీలలో మండల స్థాయి ఉద్యోగులకు, పాత్రికేయులకు క్రీడలు నిర్వహిస్తున్నామని, గెలుపొందిన వారు 14వ తేదీ ఉదయం 8 గంటలకు జనగాంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రీడలలో పాల్గొనవచ్చునన్నారు. మహిళలకు టగ్గాఫ్ వార్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, 100 మీటర్ల స్పీడ్ వాకింగ్, కబడ్డీ, చెస్ వంటివి నిర్వహించ నున్నామని, పురుషులకు క్రికెట్, వాలీబాల్, టగ్గాఫ్ వార్, లాంగ్ జంప్, 100 మీటర్ల పరుగు పందెంతో పాటు కబడ్డీ క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా జిల్లా స్థాయిలోనూ 12వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట నుండి జిల్లా స్థాయి అధికారులకు, ఉద్యోగులకు, పాత్రికేయులకు క్రీడా పోటీలు ఉంటాయని మహిళలకు పైన పేర్కొన్న విధంగా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని, పురుషులకు కూడా పైన పేర్కొన్న విధంగా క్రీడా పోటీలతోపాటు బ్యాడ్మింటన్ (డబుల్స్) క్రీడను అదనంగా చేర్పడం జరిగిందని గమనించాలన్నారు. 13వ తేదీ ఉదయం 10 గంటలకు మినీ స్టేడియంలో క్రికెట్ క్రీడా పోటీలకు ఐడిఓసి స్టాఫ్, జనగాం డివిజనల్ లెవెల్ స్టాఫ్, స్టేషన్ ఘన్‌పూర్ డివిజనల్ లెవెల్ స్టాఫ్, పోలీస్ శాఖ తో పాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ పాత్రికేయులు తమ పేర్లను జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటరెడ్డి కి ఇవ్వవలసిందిగా సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీవోల ఆధ్వర్యంలోనూ, జిల్లా స్థాయిలో జిల్లా అధికారుల ఆధ్వర్యంలోనూ క్రీడలు నిర్వహించిన అనంతరం గెలుపొంది ప్రథమ స్థానం సాధించిన విజేతలకు ఆగస్టు 15వ తేదీన నిర్వహిస్తున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులచే బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, పాత్రికేయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కళాకారులను గత ప్రభుత్వం విస్మరించిందని, ఈనెల 9న వరంగల్ నుండే రాష్ట్రంలో ఉన్న కళాకారుల జీవితాలలో కొత్త వెలుగులు నింపనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కళాకారులు స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఉడత రవి యాదవ్ మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజల బాధలు తెలిసిన నాయకుడు ప్రజా శ్రేయస్సు కోసం ఆరాటపడుతూ పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజలకు ఏం కావాలో తెలుసుకున్న యోధులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఆరు గ్యారెంటీలతో రైతు రుణమాఫీ చేసి ప్రజల హృదయాల్లో నిలిచిన ప్రజా నాయకుడన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పాటు పాడిన ఉద్యమ కళాకారులను ఆదుకునేందుకు సాంస్కృతిక వైభవం పేరుతో తొమ్మిదో తేదీన కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేస్తుందన్నారు. సకల కళా సాంస్కృతి మండలి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం సుధాకర్ మాట్లాడుతూ మతసామరస్యమే సాంస్కృతిక వైభవానికి పునాది అని, ఎక్కడ కళలు పూజింపబడతాయో అక్కడ శాంతి వెలదులుతుందన్నారు. రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన కళాకారులకు టిఎస్-ఎస్ లో ఉద్యోగాలు ఇవ్వాలని, ఉద్యోగం ఇవ్వని వారికి ఉపాధి చూపాలని, ఉద్యమంలో పాల్గొని వయసు పైబడిన కళాకారులకు పింఛన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ నర్సయ్య, సమ్మయ్య, ఎస్కే రాజు, క్రాంతి, నరసింహ, రజిత రెడ్డి, శైలజ, నవ్యశ్రీ, రవి, డప్పు శీను, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్లు పెంచేదెప్పుడు..!



కొత్త పెన్షన్ల విడుదలకు లబ్ధిదారుల ఎదురుచూపులు..

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ఆసరా పెన్షన్లు తెలంగాణ ప్రభుత్వం రాకముందు కాంగ్రెస్ హయాంలో అమలు చేసినవి రూ.200 రూపాయలు మాత్రమే. నీళ్ల నిధులు, నియామకాలు పేరుతో తెలంగాణ సెంటిమెంటుతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం మొదటిసారి ప్రభుత్వం వచ్చినాక రూ.వెయ్యి చొప్పున అమలుపరిచింది. రెండవసారి అధికారంలోకి వచ్చాక రైతుబంధు, రైతు బీమా తో పాటు పెన్షన్లను రెండింతలు చేసింది. కాని ఐదు సంవత్సరాల కాలంలో కొత్త పెన్షన్లు అమలుకు నోచుకోలేదు. ఈమధ్యకాలంలో భర్త చనిపోయిన వితంతువులకు వితంతు పెన్షన్,సదరం క్యాంపు ద్వారా వికలాంగుల సర్టిఫికెట్ పొందిన వారికి కూడా పెన్షన్ అందలేదు. కాగా వికలాంగుల పెన్షన్ కొరకు మూడు సంవత్సరాల కాలపరిమితికి ఇచ్చినా సర్టిఫికెట్ కాలం చెల్లె నాటికి కూడా పెన్షన్ అందలేదు. కాల పరిమితి తర్వాత మళ్లీ సర్టిఫికెట్ కొరకు మీ-సేవా లోఅప్లికేషన్ కు దరఖాస్తు చేసుకుందామంటే ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్ ఉన్నట్లు చూపిస్తుందని లబ్ధిదారులు వాపోతున్నారు. గత సంవత్సరం డిసెంబర్ 9న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలో భాగంగా పెన్షన్ రూ.4 వేల వరకు పెంచి ఇస్తామని హామీ ఇచ్చింది.క్రొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం పేరుతో అన్ని గ్రామాలలో సభలు నిర్వహించి వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. హామీలో భాగమైన ఆసరా పెన్షన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచినను ఇంతవరకు పెన్షన్ గురించి ఊసేత్తడం లేదని సంబంధిత లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కొద్ది మంది మ్యానువల్ గా దరఖాస్తులు మండల పరిషత్ కార్యాలయంలో ఇవ్వగా మరి కొంత మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఇట్టి విషయమై అధికారులను సమాచారం కోరగా దాదాపు 360 వరకు దరఖాస్తులను కార్యాలయంలో ఇచ్చినట్లు వారు తెలిపారు. ప్రజా పాలనలో గ్రామసభల ద్వారా వచ్చిన దరఖాస్తులు దాదాపు 20 వేల వరకు ఉంటాయి. గతంలో ప్రభుత్వము ఇస్తున్న ఆసరా పెన్షన్లకు అదనంగా రూ.8 వేల వరకు గీత, నేత, వితంతువు, వికలాంగుల, వృద్ధాప్య మొదలగు పెన్షన్ కలుపుకొని ఉండవచ్చు అని అనధికారిక లెక్కల ద్వారా తెలుస్తుంది. ఇటీవల కాలంలో రైతు రుణమాఫీ చేసిన తరుణంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లోపు పెన్షన్లు, రేషన్ కార్డులు అమలు చేసినట్లయితే ప్రభుత్వానికి గుర్తింపు వచ్చే విధంగా ఉంటుందని ప్రజలు అనుకుంటున్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు పరచాలి

సింగారపు రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



డిసెంబర్‌లో గ్రామసభల ద్వారా ప్రజాపాలన కార్యక్రమంలో 100 రోజుల్లో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తానన్న ప్రభుత్వం ఇంతవరకు పెన్షన్ల విష యములో పట్టించుకోకపోవడం విచా రకరం.57 సంవత్సరాలు నిండిన వారందరికీ పెన్షన్ అందజేస్తామన్న హామీ టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు పర చకపోగా కొత్త ప్రభుత్వం వచ్చిన నాటి నుండి లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా పాత పెన్షన్ల పెంపు కొనసాగిస్తూ కొత్త పెన్షన్లు వెంటనే అమలు చేయాలి.

కమిటీల పేరుతో కాలయాపన..

ధరణి దారికొచ్చేనా

తెలంగాణ రైతు సంఘం

రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య.

నవతెలంగాణ-జఫర్ గడ్

ధరణి సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈసమావేశానికి సోమయ్య హాజరై మాట్లాడుతూ మేము అధికారంలోకొస్తే ధరణి రద్దు చేస్తాం రైతు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల ఓటుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి సమస్య ను కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ధరణి సమస్యలతో రాష్ట్ర రైతాంగమంతా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం కమిటీల పేరుతో సమస్యలను తీర్చలేక పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యలను పరిష్కరించి, రైతుల భూములను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధరణి కమిటీని వెంటనే దయచేసి భూ సమస్యలు పరిష్కరించడం లో సత్వరమే నిర్ణయం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నీరటి కొమురయ్య, రైతు సంఘం మండల నాయకులు ఎర్ర రవి, కుల్ల రామచంద్రు, సారంగం, తోట నరసింహం, మామిడి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్త వార్తలు...

మరిపెడ సీఐగా రాజ్‌కుమార్‌గౌడ్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రాజ్‌కుమార్ గౌడ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు వెస్ట్ జోన్ వన్‌లో సీఐగా ఉన్న రాజ్‌కుమార్‌గౌడ్ సాధారణ బదిలీలలో భాగంగా మరిపెడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన హాథీరాంనాయక్ వెస్ట్ జోన్ వన్‌కు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐని మరిపెడ పోలిస్ స్టేషన్ సిబ్బంది, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

తొర్రూరు సీఐగా కే జగదీష్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు సీఐగా కే జగదీష్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ సంజీవ ఖమ్మం జిల్లాకు బదిలీ కాగా రామగుండం కమిషనరేట్‌లో పని చేస్తున్న కే జగదీష్ బదిలీపై తొర్రూరుకు వచ్చారు. ఈ క్రమంలోనే ఆయన బాధ్యతలు చేపట్టారు.

సొంత నిధులతో దుర్గమ్మ గుడి వద్ద బోరు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం పట్టణ పరిధిలో బ్రహ్మంగారి తండాలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయంలో రూ.50వేల సొంత నిధులతో నీటి బోరు మోటర్ వేయించినట్టు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు తెలిపారు. ఆదివారం ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి, మరిన్ని పదవులు అనుభవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బండారు దయాకర్, మాజీ వార్డ్ సభ్యుడు బాలునాయక్, బదవత్ సుమన్, గుగులోత్ వీరు,నరేష్, బదవత్ శ్రీను, బాదవత్ వెంకన్న, సేవల్, బానోత్ శ్రీను, భీమా, మహేష్, జీవుల, భోజ్య, తదితరులు పాల్గొన్నారు.

సక్రం మృతి పార్టీకి తీరని లోటు : కాంగ్రెస్



నవతెలంగాణ-గార్ల

మండలంలోని పుల్లూరు పంచాయతీ సూర్యతండాలో ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన మాజీ ఉపసర్పంచ్ బానోత్ సురేష్ తండ్రి బానోత్ సక్రం మృతి కాంగ్రెష్ పార్టీకి తీరని లోటని పీఏసీఎస్ చైర్మన్ వడ్ల మూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు. సూర్యతండాలో ఆదివారం బానోత్ సక్రం చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. సక్రం కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కాంట్రాక్టర్ బానోత్ రవి, మాజీ సర్పంచ్ జాటోత్ రమేష్, నాయకులు బి నాగేశ్వరరావు, కె శ్రీనివాస్, కిషన్, మోతి లాల్, లెనిన్, అశోక్, వీరన్న, కె కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఐదేండ్లుగా తండాల అభివృద్ధికి కృషి

మాజీ జెడ్పీటీసీ శారదారవీందర్ నాయక్



నవతెలంగాణ -మరిపెడ

నమ్మకంతో ఎన్నుకున్న ప్రజల కోసం పని చేయటమే నిజమైన ప్రజా సేవ అని, తండాల అభివృద్ధికి గత ఐదేళ్లుగా విశేష కృషి చేశానని మరిపెడ మాజీ జెడ్పీటీసీ తేజావత్ శారదారవీందర్ అన్నారు. ఆదివారం ఆమె మరిపెడ మండలంలోని మూలమర్రి తండా జీపీ పరిధిలో గత నెల జడ్పీ నిధుల నుంచి మంజూరైన సుమారు రూ.10లక్షలతో ఆరు హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆశీస్సులతో తండా అభివృద్ధికి, లంబాడీల అభ్యున్నతికి అహర్నిషలు కృషి చేసినట్టు తెలిపారు. ఏండ్లుగా వెనుకబడి ఉన్న గిరిజనులు, వారి తండాల అభివృద్ధికి అన్ని విధాల సహాయ సాకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భూక్య రఘు , తేజావత్ సక్రాం, ధరావత్ హుస్సేన్, వాంకుడోతు బాలాజీ, ధరావత్ సోమాణి, తీరుపతీ, సేశు, తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో ఫైలేరియా మందులు పంపిణీ



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధి ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలలో ఆదివారం సొసైటీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా ఫైలేరి యా మందుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫైలేరియా వ్యాధి రాకుండా ప్రజలందరూ ముందుగానే ఈ మందులను వేసుకోవాలని అన్నారు. ఆగస్టు 10 నుండి 12వరకు బూత్ ఆక్టివిటీ కార్యక్రమాలు, 13వ తేదీ నుండి 22వ తేదీ వరకు హౌస్ టు హౌస్ ఆక్టివిటీ కార్యక్రమాలు, 23 నుండి 25వరకు మిగిలిన వారికి మందులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, స్థానిక నాయకులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, సెకండ్ ఏఎన్ఎంలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మృతి



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని సీతానగరం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దికొండ కృష్ణమూర్తి(75) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. దీకొండ కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీకి విశేష సేవ లందించారు. కాగా ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సానుభూతి తెలిపింది. బాధిత కుటుంబాన్ని మండల అధ్యక్షులు చిట్టి వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు వాంకుడు కొమ్మాలు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నునావత్ రమేష్, వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని సానుభూతి తెలిపారు.

విద్యుద్ఘాతంతో రైతు మృతి



సోమయ్య(ఫైల్ ఫొటో)

నవతెలంగాణ -ఇనుగుర్తి

విద్యుద్ఘాతంతో రైతు మృతిచెందిన సంఘటన ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ రమేష్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన రైతు దర్శనం సోమయ్య(56) తన వ్యవసాయ భూమిలో భావి మోటార్ దగ్గర పనులు చేస్తుండగా సర్వీస్ వైరు తాకడంతో రైతు సోమయ్య మృత్యువాత పడ్డారు. మృతుడి కుమారుడు దర్శనం రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు నెల్లికుదురు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

గొర్రెల మందపై కుక్కల దాడి.. 5 గొర్రెలు మృత్యువాత

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని బోల్లపల్లి గ్రామానికి చెందిన అన్న కొమురయ్యకు చెందిన గొర్రెల మందపై శనివారం రాత్రి కుక్కలు దాడి చేయగా ఐదు గొర్రెల మృత్యువాతపడిన ఘటన చోటుచేసుకుంది కొమురయ్య తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారీగా ఇంటి ఆవరణలో గొర్రెల మందను ఉంచాడు. శనివారం రాత్రి సమయంలో కుక్కలు మందలోని పలు గొర్రెలపై దాడి చేశాయి. దీంతో 5 గొర్రెలు మృతిచెందగా పలు గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల కాపర్లు, గ్రామస్తులు కోరారు.

పనులు @ 7ఏండ్లు !

- ప్రారంభానికి నోచుకోని జీపీ కార్యాలయం
- ప్రజాపరిపాలనలో ప్రజలకు తప్పని ఇక్కట్లు

నవతెలంగాణ- మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో గ్రామపంచాయతీ నిర్మాణం పనులు ప్రారంభించి ఏడేండ్లైనా భవనం పనులు పూర్తికాలేదు. 2017లో జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం కింద సుమారు రూ.16 లక్షలతో పనులు ప్రారంభించారు. ఈ పనులను నాటి ఎమ్మెల్యే రెడ్యానాయక్ శంకుస్థాపన చేశారు. కేసీఆర్ పాలనలో గ్రామ పంచాయతీలకు నిధుల కొరతతో నత్తనడకన సాగుతూ వస్తున్న పరిస్థితిలో ఈ భవనం పూర్తి కావడానికి ఇన్నేండ్లు పట్టిందని స్థానికులు పేర్కొంటున్నారు. పూర్తయినట్లు కనిపిస్తున్న భవనం ప్రారంభానికి నోచుకోకపోవడం పట్ల గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పాలన వ్యవస్థలో మార్పు రావటం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





వెంటనే ప్రారంభించాలి : గుండగాని మధుసూదన్, సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి

మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం నాసి రకమైన పనులతో నిర్మించారు. గ్రామంలో 2700 ఓటర్లు, సుమారు 4000 జనాభా కలిగిన గ్రామపంచాయతీపై అధికారులు సవతి తల్లి ప్రేమ చూపుతున్నారు. సుమారు రూ.16 లక్షలు వెచ్చించినా కార్యాలయం చుట్టూ ప్రహరీ నిర్మించలేదు. ఫర్నిచర్ కూడా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయలేదు. మొక్కుబడిగా కార్యాలయ పనులు చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలలు అయినప్పటికీ భవనం ప్రారంభించకపోవడం గమనార్హం. పంచాయతీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించకపోవడం పట్ల అధికారుల నిర్లక్ష్యం ఉంది. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలి.



పాఠశాలలో కొనసాగుతున్న పంచాయతీ పాలన

గుండెపుడి గ్రామపంచాయతీ కార్యాలయం లేక పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని పలువురు వార్డు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్రామానికి పంచాయతీ కార్యాలయం లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఓ భవనంలో పంచాయతీ పాలన కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. దీంతో పిల్లలకు ఉండాల్సిన అదనపు గదులను గ్రామపంచాయతీ పరిపాలనకు వాడుకుంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అంతేగాక బ్లీచింగ్ పౌడర్, శానిటేషన్, దోమల నివారణ వస్తువులు పాఠశాల ఆవరణలో ఉండడంతో దుర్గంధంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం త్వరగా గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించాలని స్తానికులు కోరుతున్నారు.

బయ్యారం మండలంలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం



బయ్యారం మండలంలో గిరిజనులు తీజ్ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తీజ్ పండుగ వేడుకల్లో కాంగ్రెస్ టీపీసీసీ సభ్యులు లాకావత్ లక్ష్మీనారాయణనాయక్, మహబూబాబాద్ జిల్లా ఎన్నికల కో-ఆర్డినేటర్ గుగులోత్ కిషన్‌నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోధుమలను తొమ్మిది రోజులు బుట్టలో నానబెట్టి, బుట్ట వద్ద ప్రతి రోజు సాయంత్రం సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి సంతోషంగా నృత్యాలు చేశారు. తొమ్మిదో రోజు పూర్తయ్యే నాటికి మొలకల్లో కొన్నింటిని గిరిజన పెద్దల తలపాగాల్లో వేసి మిగిలిన వాటిని సమీపంలోని చెరువులో వదిలారు. ఈ సందర్భంగా గిరిజన యువత, నాయకులు నృత్యాలు చేసుకుంటూ ఊరేగింపుగా వెళ్లి సమీపం వాగులో నిమజ్జనం చేశారు. అనంతరం బుట్టలను తెచ్చిన యువతుల కాళ్లను వాళ్ల సోదరులు కడిగి ఆశీస్సులు తీసుకున్నారు.

ఉత్సాహభరితంగా పోలిస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

- ఎస్పీ సుధీర్ రామ్నాథ్‌కేకన్



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా పోలిస్ టీం వర్సెస్ ప్రెస్ టీం మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహభరితంగా సాగిందని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తెలిపారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం మైదానంలో పోలిస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడారు. ప్రజలను సన్మార్గంలో నడిపించడంలో పోలిస్, మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజం అని, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. స్నేహపూర్వమైన ఆటలో గెలుపోటములు ముఖ్యం కాదని అన్నారు. ఏటా ఒక సారి క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపుతో పాటు టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు తిరుపతిరావు, శ్రీనివాస్‌లు, ఆర్ఐలు, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డితో గార్లవాసి 'సత్యనారాయణ' భేటీ...



నవతెలంగాణ-గార్ల

అమెరికాలో పర్యటిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో గార్ల మండలం గోపాలపురం గ్రామానికి చెందిన బత్తుల సత్యనారాయణ భేటీ అయ్యారు. గోపాలపురంలో జన్మించిన సత్యనారాయణ, అమెరికాలో సాఫ్ట్ వేర్ కంపెనీ నిర్వహిస్తూ స్థిరపడ్డారు. తెలంగాణలో పెట్టుబడుల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా లోని సాఫ్ట్‌వేర్ కంపెనీలతో సమావేశాలు నిర్వహిస్తుండగా సత్యనారాయణ సీఎం రేవంత్ రెడ్డిని కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని వివిధ గ్రామాలలో ముత్యాలమ్మ బోనాల పండుగ ఆది వారం ఘనంగా నిర్వహించారు. గూడూరు మండల కేంద్రంలో గొల్లగూడెం చంద్రుగూడెం ప్రాంతాల్లో మహిళలు భారీ ఎత్తున పాల్గొని ముత్యాలమ్మకు బోనాలను సమర్పించారు. గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కేసముద్రం రూరల్ : కేసముద్రం మండలంలోని నారాయణపురం గ్రామ పంచాయతీలో బోనాల ఉత్సవాల సంబరాలు నిర్వహించారు. ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అలాగే ముత్యాలమ్మ అమ్మ వారికి వెండి కళ్ళు బంగారు ముక్కు పుడకను కే సముద్రం మెజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనువాస్-కవిత సమర్పించారు. ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఆదరించాలి



నవతెలంగాణ-గార్ల

త్వరలో జరగనున్న యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా తనను ఆదరించాలని అభ్యర్థి అందనాల రాజీవ్ నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. తన కుటుంబం మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలు అందించార, వారి వారసుడిగా కాంగ్రెస్ పార్టీ కి సేవలు చేసే అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను కోరారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా డీసీసీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, మండల నాయకుల ఆశీస్సులతో కాంగ్రెస్ కు సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ గార్ల మండల యూత్ అధ్యక్షులుగా గెలిపించాలని కోరారు.

రూ.100కోట్లు కేటాయించాలి

- 16వ వార్డు కౌన్సిలర్ బానోత్ పద్మసీతారాంనాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 100కోట్లు కేటాయించాలని 16వ వార్డు కౌన్సిలర్ (సీపీఐ(ఎం) బానోతు పద్మసీతారాంనాయక్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ 16వ వార్డులో మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి పలు కాలనీలు జలమయమైన విషయం విధితమే. స్థానిక కౌన్సిలర్ బానోత్ పద్మ సీతారాంనాయక్ స్పందించి సమస్యలు గుర్తించి పరిష్కరించారు. ఆదివారం బానోత్ పద్మసీతారాంనాయక్ మాట్లాడారు. గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ నిధులు దారి మళ్లించి దళిత, గిరిజన వార్డుల ప్రజలకు అన్యాయం చేశారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలైనా దళిత, గిరిజన వార్డులకు నిధులు కేటాయించాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్ల జీవో ఇచ్చి నిధులు ఇవ్వలేదు అన్నారు. ఆదివారం బోనాల పండగ సందర్భంగా ముత్యాలమ్మ గుడి పరిసరాలను శుభ్రం చేయించామని అన్నారు. చిన్నపాటి వర్షాలకే వార్డులో రోడ్లు లేక నడవలేని స్థితి నెలకొంటుందని, సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీలు లేనిచోట నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని మున్సిపాలిటీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) టౌన్ కమిటీ సభ్యులు రావుల రాజు, అనిష్ వెంకన్న, ప్రకాష్, గుంలాల్, పూసలి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రసాద వితరణ ..



నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ పరిధి ఆర్ సురేందర్‌రెడ్డి రియల్ ఎస్టేట్ వెంచర్ లో ముత్యాలమ్మ గుడిలో ఆదివారం ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండగ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు. మాజీ సర్పంచ్ పానుగోతు రామ్‌లాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, పార్టీ నాయకులు కాలం రవీందర్‌రెడ్డి, మేంచు అశోక్, మురళీధర్ రెడ్డి, సంపేట రాము, గుండగాని సుందర్, బాబు, రవి నాయక్, తదితరులు ఉన్నారు.



ఆగస్టు 12న రాజ్యాంగంపై సెమినార్

హాజరుకానున్న కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్‌బాబు

నవతెలంగాణ-మహబూబాబాద్

దళితులు సమైక్యంగా ఉండి ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు సాధించుకోవడం ద్వారానే సామాజిక న్యాయానికి పరిపుష్టత వస్తుందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి అన్నారు. ఆదివారం మహబూబాబాద్ గుండ్ల కుంటలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన కేవీసెస్ పట్టణస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 77 ఏళ్ల స్వాతంత్రాన్ని పురస్కరించుకొని రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో జిల్లా స్థాయి సెమినార్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్ ప్రధాన వక్తలుగా హాజరై ప్రసంగిస్తారని చెప్పారు. రాజ్యాంగం దేశ ప్రజలందరి మార్గదర్శిగా ఉందని, దానిని రద్దు చేయటానికి సర్వత్ర సంఘ పరివార్ శక్తులు కుట్రలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికే 106సార్లు రాజ్యాంగాన్ని సవరణ చేసి దాని మౌలిక పునాదులను దెబ్బతీశారని చెప్పారు. ప్రజాస్వామ్యం ఫెడరలిజం లౌకికతత్వం, సామాజిక న్యాయం వంటి కీలక అంశాలను బలహీనపరుస్తున్నారని విమర్శించారు. ఆగస్టు 12న ఉదయం 11గంటలకు మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో జరగనున్న సెమినార్‌కు విద్యావంతులు యువకులు, మహిళలు సామాజిక సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో కేవీపీఎస్ పట్టణ నాయకులు మందుల మహేందర్, మచ్చ వెంకన్న, సూర్లపు ముత్తయ్య, పాక నాగార్జున, పూల సతీష్, పూల ఉపేందర్, కూరనెల్లి సురేష్, తోకల శేఖర్, పత్తి వెంకన్న, కుర్ర రవి, మీసాల రాంబాబు, అంబరీష, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి



నవతెలంగాణ-చిన్నగూడూరు

చిన్నగూడూరు మండల కేంద్రంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతిని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు గునీగంటి మోహన్, మండల అధ్యక్షులు గంధసిరి వెంకన్న మాట్లాడుతూ బానిసత్వ విముక్తికై మొగలాయిలతో పోరాడి తన ధీరత్వాన్ని చాటి చెప్పిన గొప్ప యోధుడిగా సర్వాయి పాపన్న పేరుగాంచారని కొనియాడారు. మొగల్ సైన్యాన్ని ఎదిరించి తన పోరాట పటిమను చాటిన గొప్ప వీరుడని కీర్తించారు. ఆయన ఆశయ సాధన కార్మిక లోకం పోరాటం చేయాలని కోరారు. గౌడ వృత్తి వారు నేడు అనేక అవస్థలకు గురికావాల్సి వస్తుందని అన్నారు. తక్షణమే గౌడ కార్మికులకు సేఫ్టీ మోకులు అందించాలని, ప్రమాద ఎక్స్‌గ్రేషియా వర్తింపజేసి రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.5000 పింఛన్ వర్తింపజేయాలని, నీరా ప్రాజెక్టును నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ జయంతి ఉత్సవాల్లో గ్రామ సొసైటీ అధ్యక్షులు గాడి పెల్లి నరసయ్య, మొగలగాని రాజు, జయ్యారం సొసైటీ అధ్యక్షులు గోనిగంటి వెంకన్న, గాడి పెల్లి వెంకన్న, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-గార్ల

బ్రిటీష్ సామ్రాజ్యపు పునాదులు పెల్లగించేందుకు పుట్టిన విప్లవ వీరుడు భారత స్వాతంత్ర్యం కోసం అసమాన పోరాటం చేసిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి ఆవు నూరి మధు కొనియాడారు. అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని మండలంలోని అంజనా పురం వెళ్లే చౌరస్తాలో ఆదివారం నూతనంగా అవిష్కరించారు. జిల్లా కార్య దర్శి బండారు ఐలయ్య జండా ఆవిష్కరించారు. అనంతరం గుగులోత్ సక్రు అధ్యక్షతన జరిగిన సభలో మధు మాట్లాడారు. మన్యం ప్రజల హక్కుల కోసం నాడు బ్రిటిష్ పాలకుల అరాచకత్వానికి, అణచివేతకు వ్యతిరేకంగా గిరిజన ప్రజలను చైతన్య పరుస్తూ వారిని ఏకతాటిపైకి తీసుకొచ్చాడని అన్నారు. సాయుధ పోరాటం చేసి, స్వాతంత్ర్య పోరాటంలో అమరుడైయ్యారని సేవలను కొనియాడారు. సీతారామరాజు ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పీవైయల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీ నారాయణ, జిల్లా కార్యదర్శి సిహెచ్.గణేష్,నాయకులు పాపయ్య,లింగన్న,యం.మాన్య, శ్రీను, మంగిలాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు చిలకబాబు, భీముడునాయక్, బీఎస్పీ నాయకులు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.